ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 27, ఆగస్టు 2025 16 పేజీలు

కొత్తగూడెం, ప్రభాతవార్త:"దండాలయ్యా... ఉండ్రాళ్లయ్యా.. దయుంచయ్యా దేవా... నీ అండా దండా ఉండాలయ్యా... దీవించయ్యా దేవా..." అంటూ మంటపాల వద్ద వినాయకుని పాటలు మారుమోగనున్నాయి. లంబోదరుడిని కొలువు దీర్చేందుకు మంటపాలు సిద్ధం చేశారు. ఆపద మొక్కుల వాడు, ముందు పూజలు అందుకునే గణనాథుడిని అన్ని ఏరియాలు, వార్డులు, కాలనీల్లో కొలువుదీర్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. వినాయక చవితి... భారతీయుల అతి ముఖ్య పండుగలలో ఇది ఒక పండుగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపదమాసం శుక్ల చతుర్ధి మద్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. హిందూ ధర్మశాస్త్రాలు ప్రతీరోజూ వేద శ్లోకాలు, పూజలు జరుగుతాయి. వినాయక చతుర్ధి అని కూడా పిలువబడే గణేష్ చతుర్ధి. భారతదేశం అంతటా ముఖ్యంగా మహారాష్ట్రలో జరుపుకునే అత్యంత ముఖ్యమైన హిందూ పండులలో ఒకటి. ఇది జానజనం, శ్రేయస్సు, అదృష్టానికి దేవుడు అయిన గణేశుడి జననాన్ని సూచిస్తుంది.

2వ పేజీలో...



# దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా


**నేడు వినాయక చవితి**

**కొలువుదీరనున్న గణనాథులు**

**తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు**

**వినాయక చవితికి సిద్ధమైన మండపాలు**

జిల్లా వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు భక్తులు, మంటపాల నిర్వాహకులు, హిందువులు అందరూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం నాడు స్వామివారిని కొలువుదీర్చి తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించిన తర్వాత సెప్టెంబర్ 6వ తేదీన నిమజ్జనం చేయనున్నారు. మంటపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా




2వ పేజీలో...

# గురుకులాల సొమ్ము.. మింగేస్తున్నారు?

**ఆడిట్ పేరుతో జేబులు నింపుకుంటున్న కేటుగాళ్లు**

**గురుకులాల ఆడిట్-కరెన్సీ లోగట్టు**

ఖమ్మం, ప్రభాతవార్త: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుకులాల విద్యావ్యవస్థ కొందరు వ్యక్తులు కరెన్సీమాటున జేబులు కొల్లగొడుతున్నారు. విద్యాబుద్దులు నేర్పించాల్సిన ఈ వ్యవస్థకు మచ్చతీసుకొచ్చే విధంగా కొందరు కేటుగాళ్లు ఆడిట్ పేరుతో దొం గలు దొంగలు ఊర్లు పంచుకుంటున్నట్లు పైసలిస్తేనే ఆడిట్ సక్రమం అని లేకుంటే అక్రమంగా భావించి ఫైళ్లు పక్కకి వేస్తున్న వైన ం అనేక ఆరోపణల నడుమ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా టిజిడబ్ల్యూఆర్ఇఐఎస్ సొసైటీ జోనల్-4 భద్రాద్రి జోనల్ పరిధిలో ఉన్న గురుకులాల పాఠశాలలు, కళాశాలలకు చెందిన లెక్కల అంశంలో వార్షిక ఆడి ట్ నిర్వహించాల్సిన నేపథ్యంలో కొందరు వ్యక్తులు ఆడిట్ పేరుతో సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మంలోని అంబేద్కర్ జూనియర్ కళాశాలలో ఉన్న భద్రాద్రి జోనల్-4వ కార్యాలయంలో ఈ ఆడిట్ ప్రక్రియ కొనసాగుతుండగా ఆడిట్ కోసం వచ్చిన గురుకులాల విద్యా సంస్థల నుంచి ఫైల్‌కు పదివేల రూపాయల చొప్పున డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు చర్చనీయాశంగా మారింది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**- శేఖరంబంజర యూహెచ్‌సీని సందర్శించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



16 లో..

పాల్వంచ టౌన్, ఆగస్టు 26 – ప్రభాతవార్త: వివిధ సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వైద్యులను ఆదేశించారు. మంగళవారం పాల్వంచ మండలం శేఖరం

# నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన 8 మంది దళ సభ్యులు లొంగుబాటు



16 లో..

# దండాలయ్యా... ఉండ్రాళ్ళయ్యా..

(మొదటి పేజీ తరువాయి..)

ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే వినాయక విగ్రహాలను మంటపాలకు తరలించారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అనుమతులు తప్పని అని చెప్పడంతో ఆన్‌లైన్‌లో మంటపాల నిర్వాహకులు అనుమతులు తీసుకున్నారు. అదే విధంగా ప్రభుత్వం మంటపాలకు ఉచిత విద్యుత్‌ను అందించనుండటంతో నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అధికారులు తగిన సూచనలు చేస్తున్నారు.

**- విఘ్నేశ్వరుని కథ...**

సూత మహాముని శౌనకాది మహా మునులకు విఘ్నేశ్వరుని కథ ఇలా చెప్పాడు.

పూర్వం గజ రూపం కల రాక్షసుడొకడు పరమ శివుని కొరకు ఘోరమైన తపస్సు చేసాడు. అతని తపస్సుకు మెచ్చి భక్త సులభుడైన పరమేశ్వరుడు ప్రత్యక్షమై "భక్తా! నీ కోరికేమి?" అని అడుగగా, ఆ రాక్షసుడు, స్వామీ! నీవు ఎల్లప్పుడూ నా ఉదరం నందే నివసించాలి అని కోరాడు. శివుడు అతని కోరికను మన్నించి, గజాసురుని కడుపులో ప్రవేశించి నివసించసాగాడు. కొద్ది రోజులకు పార్వతీ దేవికి ఈ విషయం తెలిసి చాలా విచారించి, మహా విష్ణువును ప్రార్థించి, "ఓ దేవదేవా! ఇంతకు ముందు కూడా మీరే నా భర్తను యుక్తితో భస్మాసురుని బారి నుంచి కాపాడారు. ఇప్పుడు కూడా మీరే ఏదైనా ఉపాయంతో, మహా శివుని కాపాడవలసింది" అని వేడుకుంది. శ్రీహరి ఆమెకు ధైర్యం చెప్పి పంపించి వేశాడు.

శ్రీహరి గంగిరెద్దు మేళమే సరైన ఉపాయంగా తలచి, నందీశ్వరుని గంగిరెద్దుగా, బ్రహ్మాది దేవతలను వివిధ వాయిద్యకారులుగా మార్చి, గజాసురుని పురానికి వెళ్లి సన్నాయి వాయిస్తూ, నందిని ఆడించారు. దానికి తన్మయుడైన గజాసురుడు "మీకేం కావాలో కోరుకోండి!" అనగా, విష్ణుమూర్తి "ఇది మహిమైన నందీశ్వరుడు. శివుని వెతుక్కుంటూ వచ్చింది. కాబట్టి నీ దగ్గర ఉన్న శివుడిని ఇచ్చెయ్యి" అని అడిగాడు. వెంటనే ఆ కోరిక కోరింది వేరెవరో కాదు, సాక్షాత్తూ శ్రీ మహావిష్ణువే అని గ్రహించాడు. తనకిక మరణం తథ్యం అని గ్రహించి, శివునితో "నా శిరస్సును లోకమంతా ఆరాధించ బడేటట్లుగా అనుగ్రహించి, నా చర్మం నీ వస్త్రంగా ధరించమని" వేడుకొన్నాడు.

అభయమిచ్చిన తరువాత, విష్ణుమూర్తి నందికి సైగ చేయగా, నంది తన కొమ్ములతో గజాసురుని చీల్చి చంపాడు. బయటకు వచ్చిన శివుడు శ్రీహరిని స్తుతించాడు. అప్పుడు విష్ణుమూర్తి "ఇలా అపాత్ర దానం చేయకూడదు. దుష్టులకిలాంటి వరాలిస్తే పాముకు పాలు పోసి పెంచినట్టవుతుంది" అని చెప్పి అంతర్థానమయ్యాడు.

**- వినాయక జననం...**

కైలాసంలో పార్వతీ దేవి శివుని రాక గురించి విని, చాలా సంతోషించి, తల స్నానం చేయటానికై నలుగు పెట్టుకుంటూ, ఆ నలుగుతో ఒక బాలుని రూపాన్ని తయారు చేసి, ఆ బొమ్మకు ప్రాణం పోసి ద్వారం వద్ద కాపలాగా ఉంచి, ఎవరినీ రానివ్వ వద్దని చెప్పింది. ఆ బాలుడు సాక్షాత్తూ పరమేశ్వరునే ఎదుర్కొని తల్లి ఆనతి నెర వేర్చాడు. ఆ ధిక్కారానికి కోపం వచ్చిన పరమశివుడు అతని శిరచ్ఛేదంగావించి లోపలికి వెళ్లాడు.

అప్పటికే పార్వతీ దేవి స్నానం ముగించి చక్కగా అలంకరించుకుని, పతిదేవుని రాకకై ఎదురు చూస్తోంది. శివునికి ఎదురెళ్లి ప్రియ సంభాషణలు చేస్తుండగా ద్వారం దగ్గర ఉన్న బాలుని విషయం వచ్చింది. శివుడు చేసిన పని విని ఎంతో దుఃఖించగా, శివుడు కూడా చింతించి, గజాసురుని శిరస్సును అతికించి ఆ బాలుని బ్రతికించాడు. అందువల్ల "గజాననుడు"గా పేరు పొందాడు. అతని వాహనం అనింద్యుడనే ఎలుక. గజాననుడు తల్లిదండ్రులను భక్తి శ్రద్ధలతో కొలిచేవాడు. కొన్నాళ్లకు పార్వతీ పరమేశ్వరులకు కుమార స్వామి పుట్టాడు. అతని వాహనం నెమలి. అతను మహా బలశాలి.

**- విఘ్నేశాధిపత్యం...**

ఒక రోజు దేవతలు, మునులు పరమేశ్వరుని దగ్గరకు వెళ్లి "మాకు ఏ పనిచేసినా విఘ్నం రాకుండా కొలుచుకోవడానికి వీలుగా ఒక దేవుడిని కనికరించమని" కోరారు. ఆ పదవికి గజాననుడు, కుమార స్వామి ఇద్దరూ పోటీ పడ్డారు. ఆ సమస్య పరిష్కరించడానికి శివుడు, "మీలో ఎవరైతే ముల్లోకాలలోని అన్ని పుణ్య నదులలో స్నానం చేసి ముందు వస్తారో, వాళ్లే ఈ పదవికి అర్హులు" అన్నాడు. దానికి అంగీకరించిన కుమార స్వామి వెంటనే తన నెమలి వాహనమెక్కి వెళ్లి పోయాడు. గజాననుడు మాత్రం చిన్న బోయిన ముఖంతో "తండ్రీ! నా బలాబలాలు తెలిసీ మీరిలాంటి షరతు విధించటం సబబేనా? నేను మీ పాద సేవకుడిని కదా! నా మీద దయ తలచి ఏదైనా తరుణోపాయం చెప్పమని కోరాడు. అంతట శివుడు దయతో ఈ మంత్రం చెప్పాడు.

**"సకృన్ నారాయణే త్యుక్త్వా పుమాన్ కల్పశత త్రయం! గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్ర!'**

కుమారా! ఇది నారాయణ మంత్రం! ఇది ఒకసారి జపిస్తే మూడు వందల కల్పాలు పుణ్య నదులలో స్నానం చేసినట్టవుతుంది. షరతు విధించిందీ తండ్రే, తరుణోపాయం చూపిందీ తండ్రే కాబట్టి, ఇంక తాను గెలవగలనో లేదో, కుమార స్వామి తిరుగుతూ ఉంటే నేను ఇక్కడే ఉండి ఎలా గెలుస్తాను? అని సందేహించకుండా, ఆ మంత్రం మీద భక్తి శ్రద్ధలతో జపించుచూ, మూడు మార్లు తల్లిదండ్రులకు ప్రదక్షిణ చేసి కైలాసంలోనే ఉండి పోయాడు.

అక్కడ కుమార స్వామికి, మూడు కోట్ల యాభై నదులలో, ఏ నదికెళ్లినా అప్పటికే గజాననుడు ఆ నదిలో స్నానం చేసి తనకెదురు వస్తున్నట్లు కనిపించే వాడు. అన్ని నదులూ తిరిగి, కైలాసానికి వచ్చేసరికి అన్నగారు, తండ్రి పక్కనే ఉన్నాడు. తన అహంకారానికి చింతించి, "తండ్రీ! అన్నగారి మహిమ తెలియక ఏదో అన్నాను. నన్ను క్షమించి అన్నకు ఆధిపత్యం ఇవ్వండి" అన్నాడు.

ఆ విధంగా భాద్రపద శుద్ధ చవితి రోజు గజాననుడు, విఘ్నేశ్వరుడైనాడు. ఆ రోజు అన్ని దేశాల లోని భక్తులందరూ విఘ్నేశ్వరునికి అనేక రకాలైన పిండి వంటలు, కుడుములు, టెంకాయలు, పాలు, తేనె, అరటి పళ్లు, పానకం, వడ పప్పు సమర్పిస్తారు. విఘ్నేశ్వరుడు, తృప్తి పడి తిన్నంత తిని, తన వాహనానికి పెట్టి, తీసుకెళ్ల గలిగినంత తీసుకుని భుక్తాయాసంతో చీకటి పడే వేళకు కైలాసం చేరుకున్నాడు. ఎప్పటిలాగా తల్లి దండ్రులకు వంగి నమస్కారం చేయబోతే తన వల్ల కాలేదు. చేతులసలు నేల కానితేనా? పొట్ట వంగితేనా? అలా విఘ్నేశ్వరుడు అవస్థ పడుతుంటే, శివుని శిరస్సుపై ఉన్న చంద్రుడు పక పకా నవ్వాడు. చంద్రుని చూపు సోకి వినాయకుని పొట్ట పగిలి కుడుములన్నీదొర్లు కుంటూ బయటకు వస్తాయి. పార్వతీ దేవి దుఃఖించుచూ, చంద్రుని ఇలా శపించింది. "ఓరి పాపాత్ముడా! నీ చూపు తగిలి నా కొడుకు మరణించాడు. అందుకని నిన్ను చూసిన వాళ్లు, పాపాత్ములై నీలాపనిందలు పొందుతారు"...

**- ఏకవింశతి పత్రపూజ....**

సుముఖాయనమః మాచీపత్రం పూజయామి!
గణాధిపాయ నమః బృహతీపత్రం పూజయామి!
ఉమాపుత్రాయ నమః బిల్వపత్రం పూజయామి!
గజాననాయ నమః దుర్వాయుగ్మం పూజయామి
హరసూనవేనమః దత్తూరాపత్రం పూజయామి!
లంబోదరాయనమః బదరీపత్రం పూజయామి!
గుహాగ్రజాయనమః అపామార్గపత్రం పూజయామి!
గజకర్ణాయనమః తులసీపత్రం పూజయామి!
ఏకదంతాయ నమః చూతపత్రం పూజయామి!
వికటాయ నమః కరవీరపత్రం పూజయామి!
భిన్నదంతాయ నమః విష్ణుక్రాంతపత్రం పూజయామి!
వటవేనమః దాడిమీపత్రం పూజయామి!
సర్వేశ్వరాయనమః దేవదారుపత్రం పూజయామి!
ఫాలచంద్రాయ నమః మరువకపత్రం పూజయామి!
హేరంబాయనమః సింధువారపత్రం పూజయామి!
శూర్పకర్ణాయనమః జాజీపత్రం పూజయామి!
సురాగ్రజాయనమః గండకీపత్రం పూజయామి!
ఇభవక్త్రాయనమః శమీపత్రం పూజయామి!
వినాయకాయ నమః అశ్వత్థపత్రం పూజయామి!
సురసేవితాయ నమః అర్జునపత్రం పూజయామి!
కపిలాయ నమః అర్కపత్రం పూజయామి!
శ్రీ గణేశ్వరాయనమః ఏకవింశతి పత్రాణి పూజయామి!

# గురుకులాల సొమ్ము మింగేస్తున్నారు?

(మొదటి పేజీ తరువాయి..)



గురుకులాల్లో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి నిరుపేద మధ్యతరగతి విద్యార్థుల అభ్యున్నతి కోసం విద్యను అందిస్తుంటే వాటికి సంబంధించిన బిల్లుల వ్యవహారంలో ఒక్కొక్కటిగా అక్రమాలు కుప్పలు తెప్పలుగా బయట పడుతున్నాయి. వీటిని సక్రమం చేసేందుకు కొందరు ఆడిట్ అధికారులు మరికొందరు గురుకులాల నిర్వాహకులు కుమ్మక్కై ఫైల్‌కు పదివేల చొప్పున వసూళ్లకు పాల్పడుతుండటం వారి వ్యవహారం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని విద్యా సంఘాలు ఆరోపిస్తున్నాయి. కాస్మోటిక్ మొదలు కొని అన్నం, కూరలు, చికెన్, కోడిగుడ్లు పుస్తకాలు ఇలా చెప్పుకుంటే పోతే ప్రతి అంశంలోను అడ్డగోలుగా లెక్కలు చూపి అందినకాడికి దండుకుంటున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఎవరి స్థాయిలో వాళ్లు బిల్‌ఫారం చేసి ప్రభుత్వ ఖజానాకు కన్నెం పెడుతున్నారు. గత రెండు రోజులుగా ఈ కార్యాలయంలో ఆడిట్ అధికారులు గురుకులాల పాఠశాలలు, కళాశాలకు చెందిన ఆడిట్ వ్యవహారాలను చక్కబెట్టేందుకు అక్రమ మార్గంలో చేయి చాచి సొమ్ములు ఇచ్చిన వారు ఫైల్ సక్రమమే అంటూ ఫైళ్లకు క్లియరెన్స్ ఇస్తున్నారని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. మాట వినని వారి ఫైళ్ల అక్రమం, అన్యాయం అన్ని లెక్కలు సక్రమంగా లేవంటూ ఫైళ్ల పక్కకు పడేస్తున్న వ్యవహారం చోటుచేసుకుందని అనేక మంది ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు.

ఈ జోనల్ పరిధిలోని ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్ 5 జిల్లాల పరిధిలో ఆడిట్ బాగోతం జిల్లాల వారిగా కొనసాగుతుంది. గురుకుల విద్యాలయాల్లో గత కొన్ని సంవత్సరాలుగా ఆడిట్ వ్యవహారంలో అనేక లోగుట్టు చోటు చేసుకుంటున్న అంతగా వెలుగులోకి రాలేదు. ప్రస్తుతం చేస్తున్న లెక్కల బాగోతంలో కరెన్సీల లొగట్టు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఇప్పటి వరకు చేసిన ఆడిట్ ఫైళ్లు ఎన్ని క్లియరెన్స్ ఇచ్చారు ఎన్ని అవకతవకలు ఉన్నట్లు గుర్తించారో వాటి వివరాలు తెలుసుకుంటే ఆడిట్ అధికారుల బాగోతం బట్టబయలు అవుతుందని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. డబ్బులు చెల్లించిన వారే బహుతంగా ఆడిట్ అధికారుల బాగోతాన్ని బట్ట బయలు చేస్తున్నారు. ఒక్కొక్క బిల్లు పరిశీలించుకుంటూ పోతే ప్రతి బిల్లులోనూ తప్పుడు లెక్కలు చూపించి సాక్షలను సైతం తారుమారు చేస్తూ ఈ కుబేరాకే కన్నెం వేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నిరుపేద మధ్యతరగతి విద్యార్థులకు సక్రమంగా భోజనం పెట్టలేని దయనీయ స్థితికి దారి తీస్తున్నాయి. విద్యార్థులను సైతం భయపెట్టి లెక్కల్లో వారిని సాక్షులుగా ఉంచడం అనేది వారి చేతివాటానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఎందుకంటే బిల్లులు పెట్టిన అంశాలకు అవకతవకలు ఉండటం వల్ల వాటికి విద్యార్థులే సాక్ష్యం అంటూ విద్యార్థులను ముందు వరసలో పెట్టడం అనైతిక చర్యగా ఈ ఆడిట్ వెలుగు చూస్తున్నాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

కొన్ని గురుకులాల విద్యాలయాలు తాము చేసే ప్రతి అంశం సక్రమంగా ఉందని సర్టిఫికేట్లు పొందేందుకు డబ్బు ఆశ చూపి అక్రమాన్ని సక్రమం చేసుకుంటున్నారు. ఈ ఆడిట్ వ్యవహారం బట్టబయలు చేసేందుకు ఉన్నతాధికారులు తక్షణమే రంగంలోకి దిగి ఇటువంటి కేటుగాళ్ల ఆటలకు పుల్‌స్టాఫ్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ లోగట్టు వ్యవహారాన్ని కరెన్సీ బాగోతానికి అడ్డుకట్ట వేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. దీనికి కర్త, కర్మ, క్రియగా వ్యవహరిస్తున్న వారిని గుర్తించి తగిన రీతిలో గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు.



# యమపాశంలా కరెంట్ తీగలు

## కనికరం చూపని విద్యుత్ అధికారులు

## చింతకాని విద్యుత్ సిబ్బంది నిర్వాకం

## భయాందోళనలో కాలనీ వాసులు

చింతకాని, ప్రభాతవార్త



హైటెన్షన్ విద్యుత్ తీగలు ఇంటిపైన కిందకు వేలాడుతూ యమపాశంలా దర్శనమిస్తున్నా చింతకాని మండల విద్యుత్ అధికారులు తీరు ఆందోళనకు గురిచేస్తోంది. ఇలాంటి విద్యుత్ ప్రమాదాలు రాష్ట్రంలో తరచుగా చోటు చేసుకుంటున్నా విద్యుత్ అధికారుల్లో మాత్రం ఏమాత్రం చలనం లేనట్టు కనిపిస్తుంది. మండల పరిధిలో నేరడ గ్రామంలో 2వ వార్డు నందు కరెంట్ హైటెన్షన్ తీగలు ఇంటిపైన కిందకు వాలి విద్యుత్ ప్రమాదానికి చేరువలో ఉన్నా విద్యుత్ అధికారులు అటుగా కన్నెత్తి చూడకపోవడం విధుల పట్ల వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. వర్షా కాలం విద్యుత్ ప్రమాదాలు సంబవించకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో విద్యుత్ అధికా రులు అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. తమ ఇంటిపై ఉన్న విద్యుత్ హైటెన్షన్ తీగలు కిందకు వాలిపోయాయని గాలి, వాన వచ్చినప్పుడు రెండు ఒకదానికొకటి తగిలి విద్యుత్ మంటలు వస్తున్నాయని బాధితులు పలుమార్లు మండల విద్యుత్ అధికారికి చెప్పినా కనికరం చూపడంలేదని బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి భవనంపై ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంట్ తీగలను తొలగించి తమకు ప్రాణ నష్టం జరగకుండా కాపాడాలని కోరుతున్నారు.

# విద్యా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి

**- కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రతీ విద్యార్థి అన్నిరంగాల్లో రాణించే విధంగా పోటీప్రపంచంలో నైపుణ్యంలో మెరుగు పరుస్తూ పరుగు పెట్టించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశహాల్లో విద్యావ్యవస్థ పటిష్టతకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో ఉపాధ్యాయులందరూ భాగస్వాములు అయ్యేవిధంగా తీసుకుంటున్న చర్యలపై అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీవిద్యార్థిని అన్ని రంగాల్లో రాణించే విధంగా పోటీ ప్రపంచంలో నైపుణ్యంలో మెరుగు పరుస్తూ పరుగు



పెట్టించాలన్నారు. ప్రతీవిద్యార్థి చైతన్య దీప్తి కావాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే విధంగా ఆత్మ ధైర్యం నింపాలన్నారు. క్రీడలపై ఆసక్తి కల్పించాలని, మహనీయుల గాధలు వివరిస్తూ, నిరంతర కార్యకలాపాలకు కార్యాచరణ రూపొందించుకోవలన్నారు. లీడర్ షిప్ ఇవ్వాలని, నాయకత్వం చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. డాక్టర్, లాయర్, కలెక్టర్, పోలీస్, శాస్త్ర వేత్తలు, ఇంజనీరు లుగా అవ్వాలంటే ఏమి చదవాలో, ఎలా ఉండాలో ఆయా వృత్తులలో రాణించిన వారి గాధలను తెలియజేస్తూ, విద్యార్థులు ఆయా రూపంలో ఫోటోకు తీయించి ఎదురుగా ఏర్పాటు చేస్తే నిరంతరం గుర్తుకు వచ్చి పట్టుదల పెరుగుతుందన్నారు. ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్ వంటివి తెలియజేస్తూ జాగ్రత్తలు తీసుకునే విధంగా చైతన్య పరచాలన్నారు. అంతకు ముందు జిల్లాను ఎన్ఎఎస్‌లో దేశంలోనే తెలంగాణలో ప్రప్రథమంగా నిలపడంలో కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు చంద్ర భాను, రవికుమార్, సత్యమూర్తి, శ్రీనివాస్, గౌసియాబేగం, రామరాజు, నాగరాజు ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన డిజిటల్ పంటల నమోదు కార్యక్రమం

**ములుగు, ఆగస్టు 26, ప్రభాతవార్త :**

2025,2026 వానాకాలం సీజన్లో రైతులు వేసిన పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసుకునేందుకుగాను వ్యవసాయ శాఖ ప్రతి చర్యలు తీసుకుంటుంది. ఇందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ పంటల నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగానే ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్ గోవిందరావుపేట, తాడువాయి మండలాల్లో సైతం పంటల డిజిటల్ సర్వే మంగళవారం నుండి ప్రారంభించింది. ఆయా మండలాలలోని ప్రతి క్లస్టర్ లో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద పంటల నమోదును రైతులు చేసుకోవాల్సి ఉంటుంది. పంటలు నమోదు వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో వ్యవసాయ అధికారులు నమోదు చేస్తారు. పట్టా భూములు ఎక్కువగా విస్తీర్ణం ఉన్న భూములను డిజిటల్ సర్వే చేయడం జరుగుతుంది. ప్రతి క్లస్టర్ లోని మహిళా వ్యవసాయ విస్తరణ అధికారి 1800 ఎకరాలు డిజిటల్ సర్వే చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్క పంట క్షేత్రాన్ని సందర్శించి పంట వివరాలను ఫోన్ ద్వారా సేకరించడం జరిగి యాప్ లో నమోదు చేస్తారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ సర్వేను ప్రారంభించింది. ఈ డిజిటల్ సర్వే కారణంగా రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయడంలో ఎలాంటి అడ్డంకులు ఏర్పడవు దీనితో రైతులకు గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉంది

## గవర్నర్ యాదిలోకొండ పర్తికి వెలుగులు

**కోట్లాదినిధులతో ఆదివాసీ గ్రామంలో ప్రగతిపనులు,**

**మహిళలకు స్వయం ఉపాధికి జపాన్ ,మలేషియవిదేశీయులతో శిక్షణ**

**పండ్లతోటల పెంపకంతో లబ్దికి దోహదం**

**వెదురుమొక్కల పంపిణీ**

**ఆర్థిక పరిపుష్టి మెరుగు**

**అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు వెల్లడి**

**మేడారం ప్రభాతవారంత ఆగస్టు 26)**

ఆదివాసీలను అభివృద్ధిచేయలనే లక్ష్యంతో రాష్ట్రగవర్నర్ యాదిలో ఉంది. ఈక్రమంలోనె ములుగు జిల్లాలోని కొండపర్తి గ్రామాన్ని ఎంచుకును దత్తతతీసుకున్నారని ములుగు అదనపుకలెక్టర్ సంపత్ రావు అన్నారు. ఆగ్రామాన్ని మంగళవారం డి ఆర్ డి ఒ శ్రీనివాస్ తోకలసి ఐ కె పి ఆధ్వర్యంలో సందర్శించారు. మొదటుగా కొండపర్తిలోని మహిళలను, పిల్లలను పిలిసి పండ్లమొక్కలు, మామిడి మొక్కలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. పండ్లతోటల పెంపకంతో స్వయం ఉపాదికి దోహదపడతాయన్నారు ఎలాంటిపెట్టుబడిలేకుండా మొక్కలకు నీటిసరఫరా ఉండాలని కొద్దిపాటి ఎరువువేస్తె చాలన్నారు. ఇదిలా ఉండగా వెదురుమొక్కలను సైతం పంపిణీచేశారు. ఈమొక్కలకు ఎలాంటివి అవసరం లేకుండా పెరుగుతాయన్నారు. బాగాపెరిగిన తర్వాత ఈమొక్కలను కటింగుచేసె టీమ్ గ్రామానికి వచ్చి అమ్మిపెడతారని తెలిపారు. ఆర్థికంగా సమస్యలను పరిష్కరించుటకు ఉపయెగ పడతాయని సూచించారు. ఏడాదిలోపలనె నాటినప్రతీమొక్క దానిపెరుగుదల చూపిస్తుందన్నారు చిన్నవయస్సులోనే ఫలితాన్ని ఇస్తుందని తెలిపారు. కొండపర్తి గ్రామం రాష్ట్రంలోనే అభివృద్దిలో ఎక్కడలేని విధంగా కొండంత వెలుగునిస్తుందన్నారు. కొండపర్తి గ్రామ దశ,దిశలో ఎన్నోరకాల పనులను చేపట్టిపూర్తిచేశారని ఆపనులను అదనపుకలెక్టర్ పరశీలించి సంతోషం వ్యాక్తంచేశారు. డి ఆర్ డి ఒ మాట్లాడుతు ఆదివాసీ గిరిజనులు ఎంతో అదృష్టవంతులని అన్నారు. ఈగ్రామం గవర్నర్ యాదిలో పడటం అభివృద్ధికి కోట్లాదిరూపాయలతో ఎన్నోరకాల పనులుచేయించడం మరువులేని విధంగా కొండపర్తి యాది ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలోతాడ్వాయి డి పి ఎం రాజు,మండల సెర్ప్ ఏ పి ఎం కిషన్ ,టి జి ఐ ఎల్ పి జిల్లా కో ఆర్డినేటర్ వెంకన్న,మండలకో ఆర్డినేటర్ యాదగిరి ఐ కె పి ఏపి ఎం శ్రీనివాస్ ,సి సి పూణే గ్సింహులు, గ్రామస్తులు



# మట్టి విగ్రహాలు వినియోగించాలి

**ప్రభాత వార్త వాజేడు**

వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను మాత్రమే వినియోగించాలని అవగాహన కల్పిస్తూ వాజేడు నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వయంగా మట్టి విగ్రహాలను తయారు చేశారు. పర్యావరణానికి హాని చేయని ప్రకృతి హితమైన వినాయక విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి విద్యార్థులకు పంపిణీ చేశారు. కృత్రిమ విషపూరిత రసాయన రంగులచే తయారుచేసిన విగ్రహాలు వాడుట వలన వాతావరణ కాలుష్యం,జల కాలుష్యం, వాయు కాలుష్యం పెరిగే అవకాశాలు ఉన్నాయని ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అవగాహన కలిగించారు. అందరూ మట్టి విగ్రహాలని వినియోగించావిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, చల్లగురుగుల మల్లయ్య, వెంకట రమణ,రంగు ఆనంద్, పోరిక రవి కుమార్,బొగ్గం కుమార్ బాబు,కంచు ప్రభాకర్,షిండే రాజేష్,కోకిల శ్రీ రంగం, సిబ్బంది జర్పుల వస్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిపిలో నకిలీ సర్టిఫికెట్ల బాగోతం

**రికార్డులో పేరు లేకున్నా ధ్రువపత్రం జారి ఎలా..?**

**పైకం ఇస్తే ఏ పత్రమైన జారీ చేస్తారా..?**

**కాసులకు కక్కుర్తి పడి లేనిది ఉన్నట్టుగా చిత్రీకరణ**

**విచారణ చేపడితే వాస్తవ విషయాలు మరిన్ని వెలుగులోకి**

**సమాచార హక్కు చట్టం పిర్యాదు దారుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్**

**ములుగు, ఆగస్టు 26, ప్రభాతవార్త :**


చేతిలో అధికారం ఉందంటే చాలు ఎలాంటి పనైనా,ఎంతటి విషయం అయినా చాలా అవలీలగా ఆ పని చేయచ్చు.చట్టంతో కూడిన పనైనా చట్టం లాగా చేయాల్సిందే. అది పంచాయతీ అధికారా...లేక రెవిన్యూ అధికార అనేది కాదు, పైకం కనపడితే అంతే ఒరిజినల్, నకిలీ అనే తేడా లేకుండా సర్టిఫికెట్ లను ఇవ్వడం ఆనవాయితీగా మారుతుంది. ఇంత గొప్ప కార్యం జిల్లాలోని ములుగు గ్రామ పంచాయతీ లో ఆలస్యంగా వెలుగు చూసిన వైనం. 2019 సంవత్సరంలో నాటి పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది తో కలిసి చేసిన నిర్వాహకంపై జిల్లా ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

**రికార్డులో లేకున్న ఇంటి ధ్రువీకరణ పత్రం జారీ**

జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ( నాటి గ్రామ పంచాయతీ)ఏర్పడక ముందు 2019 సంవత్సరంలో జిల్లా కేంద్రానికి చెందిన మహిళ గ్రామపంచాయతీ కార్యాలయం సంప్రదించి







తమపై ఉన్న ఇంటిపై ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని కోరగా, స్పందించిన నాటి పంచాయతీ కార్యదర్శి రికార్డులను పరిశీలించి అందులో పేరు లేకున్న ఉన్నట్లుగా చిత్రీకరించి, సదర్ మహిళపై ఇంటి నెంబర్ తో కూడిన ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. దీంతో సదర్ మహిళ ఆ ధ్రువీకరణ పత్రం తో ఇంటిని తన భర్త పేరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేపించారు. అసలు గ్రామపంచాయతీ రికార్డులలో పేరు లేకున్న ,ఎటువంటి శిస్తు కట్టకున్న, రికార్డులో ఉన్నట్లుగా నాటి పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరణ పత్రం ఇవ్వడంపై జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. చేతిలో అధికారం ఉంటే లేనిది ఉన్నట్టుగా ఉన్నది లేనట్లుగా చిత్రీకరించవచ్చు అని చెప్పడానికి ఈ సంఘటననే నిదర్శనంగా చెప్పవచ్చు.

**సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి**

ములుగు గ్రామపంచాయతీ లో సర్టిఫికెట్ల జారి లో నిబంధనలు ఉల్లంఘించి ధ్రువపత్రాలను జారీ చేశారని మల్లంపల్లి కి చెందిన యువకుడు తోటకూరి శ్రీకాంత్ సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని కోరగా అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2019 సంవత్సరంలో కార్యదర్శి, సిబ్బంది సహకారంతో గ్రామ పంచాయతీ రికార్డులలో నమోదు కాని పేరు పై ఇంటి ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్లుగా వెల్లడైంది. ఈ క్రమంలో వెలుగులోకి వచ్చింది ఒకటే అయినప్పటికీ గ్రామపంచాయతీలో జరిగిన ధ్రువీకరణ పత్రాలు కావచ్చు లేక ఇంటి అనుమతి పత్రాలు ఇవ్వడంలో ఇలాంటి అవకతవకలు జరిగాయని తెలిపారు. ఈ విషయాలపై జిల్లా యంత్రాంగం దృష్టి కేంద్రీకరించి పూర్తిస్థాయిలో విచారణ జరిపితే వాస్తవ విషయాలు వెలుగులోకి వస్తాయని శ్రీకాంత్ తెలిపారు.

**పైకం ఇస్తే ఏ పత్రమైన జారీ చేస్తారా..?**

ధ్రువీకరణ పత్రాలు కావాలంటే పైకం ఇవ్వాల్సిందే. అది రికార్డులో ఉన్నదైతే ఒక బేరం, లేకుంటే మరొక బేరం మాట్లాడుకుని పని జరిపించాల్సిందే అందుకు ములుగు గ్రామపంచాయతీ అడ్డగా మారిందన్న ఆరోపణలు కోకోల్లలుగా వెల్లువెత్తుతున్నాయి. పని కావాలంటే పైసలు కొట్టు పత్రాలు పట్టు అన్నట్టుగా ములుగు గ్రామపంచాయతీ అడ్డగా మారిపోయిందని ఆరోపణలు పెద్ద ఎత్తున వినపడుతున్నాయి.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## - దుమ్ముగూడెం తహసిల్దార్, ఎంపీడీవోలకు బీజేపీ వినతిపత్రం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:





భద్రాచలం చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలంలోని శిధిలవస్థకు చేరిన ప్రధాన రహదారి మరమత్తులను ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజ ధర్మ డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ పిలుపు మేరకు స్థానిక సమస్యలపై బీజేపీ నాయకులు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్‌కు, ఎంపీడీవో వివేకరామ్‌లకు మంగళవారం వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా కుంజ ధర్మ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అవినీతి మాయమైనదని, ఆరు గ్యారెంటీల పథకం అమలు కావడం లేదని ఆయన విమర్శించారు. ఇసుక లారీలు వలన ప్రధాన రహదారి మరమ్మత్తులకు గురైయిందని, వాహన దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే రహదారి నిర్మాణ పనుల చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పారిశుద్ధ్య పనులు సక్రమంగా లేవని, ప్రజ ఆరోగ్యాన్ని ప్రభుత్వం కాపడలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కే.త్రినాధ రెడ్డి, కుందనపు పవన్ కుమార్, దేగల సురేష్ బాబు, కొర్స కామయ్య, రుకిణ్మీ, బాలకిష్ణ, విఘ్నేష్, రాజరావ్, మహమద్, కొర్స కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంగువాయిబాడువా గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి: సీపీఎం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలం మంగువాయిబదువా గ్రామంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య ప్రభుత్వం డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొర్స చీలకమ్మ అధ్యక్షతన మంగువాయి బదువా గ్రామంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ.. గ్రామంలో వీధి లైట్లు వెలగటం లేదని, పారిశుధ్యం పడక వేసిందని ఆయన దుయ్యపట్టారు. గ్రామంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలను మంజూరు చేయాలని, అంతర్గత రహదారులను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, కుర్రం సుబ్బరావు, కల్లూరు శ్రీను, సారయ్య, పర్సిక వెంకయ్య, చందరావు, సీతమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సెక్యురిటీ గార్డ్‌పై చర్యలు చేపట్టాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవాలయంలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్న శేఖర్ అనే వ్యక్తి మద్యం సేవించి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని, అతనిపై చర్యలు చేపట్టాలంటూ గ్రామస్తులు దేవాలయ ఇన్చార్జ్ అనిల్ కుమార్‌కు మంగళవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. మద్యం సేవించి దేవాలయానికి వచ్చే భక్తులకు ప్రసాదలను విక్రయిస్తున్నాడని, అసుభ కార్యాలకు వెళ్లి, అవే దుస్తులతో దేవాలయానికి వచ్చి, లడ్డు ప్రసాదాలను విక్రయిస్తు భక్తుల మనోభావాలను దెబ్బ తిస్తున్నాడని, ఈ విషయమై ప్రశ్నించిన స్థానికులను దుర్భషాలడుతున్నడాని, అతనిపై అధికారులు విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఏ.ద్రాక్షాయిని, ఎగ్గడి మంగమ్మ, కే.వరలక్ష్మి, ఏ.లక్ష్మి, జి.లీలవతి, ఏ.ప్రత్యుష పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దమ్ము చేస్తుండగా ట్రాక్టర్ ఇంజన్ పాల్టీ

## - డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండల పరిధిలో గడ్డోరు గట్ట గ్రామ సమీపంలో వరి నట్ల కోసం దమ్ము చేస్తున్న ట్రాక్టర్ ఇంజన్ ప్రమాదవశాత్తు పాల్టీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ నడుపుతున్న పెద్దనల్లబల్లి గ్రామానికి చెందిన ఇర్ప జంపన్న అనే వ్యక్తి ట్రాక్టర్‌తో పాటు పాల్టీ కొట్టి ట్రాక్టర్ ఇంజన్ కింద ఇరుకున్నాడు. దీంతో అక్కడ ఉన్న కూలీలు సమీప బంధువులకు సమాచారం ఇవ్వడంతో మరో మూడు ట్రాక్టర్ల సహాయంతో పాల్టీ కొట్టిన ట్రాక్టర్ ఇంజన్ తొలగించి క్షేతగాత్రుడిని బయటకి తీసారు. తీవ్ర గాయాల పాలైన క్షతగాత్రుడిని వైద్య చికిత్సల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

## - ఎస్సై ఎన్. వెంకటకృష్ణ

తల్లాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త :




వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఎస్సై ఎన్. వెంకటకృష్ణ కోరారు. మండపాలు విద్యుత్ లైన్ల క్రింద, ట్రాన్స్‌ఫార్మర్లకు దగ్గరగా ఏర్పాటు చేయవద్దని, మండపాల్లో ఎర్త్ వైర్ పనితీరుపై అవగాహన పెంపొందించుకోవాలని, వైరింగ్‌లో ఎక్కడా జాయింట్లు లేకుండా చూసుకోవాలని, కనెక్ట్ అయిన లోడ్‌కు సరిపోయే రిటైర్ట్ కేబుల్ వైర్లు సరైన ఇన్సూలేషన్‌తో ఉపయోగించాలని, సర్వీస్ కేబుల్స్ హుకింగ్ చేయరాదని, విద్యుత్ వైర్లు ఇనుప పైప్‌లకు తాకకుండా చూసుకోవాలని, ఇన్వర్టర్ లేదా జనరేటర్ వాడితే రిటర్న్ కరెంటు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లకు ఎస్సై విజ్ఞప్తి చేశారు.




# ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

## - మండల వ్యాప్తంగా ఉన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - భారతీయ జనతా పార్టీ వినతి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బూర్గంపాడు మండల సారపాక గ్రామంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేసి సంబంధించిన మండల అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విచ్చేసి నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. బూర్గంపాడు మండలం నుంచి సీతారామ ప్రాజెక్టు ద్వారా కాలువ వెళ్తుంది కానీ, ఒక్క ఎకరానికి కూడా నీళ్లు అందడం లేదని, సంబంధిత అధికారులు ముఖ్యమంత్రికి, సంబంధించిన మంత్రికి తెలియజేసి మండల వ్యాప్తంగా ఉన్న ఎకరానికి నీరు అందే విధంగా చూడాలి, గిరిజన మరియు గిరిజన ఇతర పోడు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వాలని, అన్ని అర్హతలు ఉన్నప్పటికీ మండల వ్యాప్తంగా చాలామంది పేర్లు ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో లేవు కావున వెంటనే వారి పేర్లను ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాలో చేర్చాలని, అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ బాలు నాయక్, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు వెంకట రెడ్డి, బిఎంఎస్ వై.వెంకటేశ్వర రావు, చుక్కపల్లి బాలాజీ, దుప్పటి సురేష్ , చల్లకోటి సురేష్, కేసాగని శ్రీనివాస్ గౌడ్, నూతక్కి సురేష్, కోడెబోయిన రవి, పటేల్, రహీమ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షూ పంపిణీ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలోని రామరావు పేట గ్రామపంచాయతీలో ఉన్న ఒడ్డుగుంపు ఎంపీపీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఐటీసీ పీఎస్‌పీడీ భద్రాచలం మహిళ సమితీ ఆధ్వర్యంలో మంగళశారం షూలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళ సమితీ సెక్రటరీ మాధవి మాట్లాడుతూ.. ఐటీసీ పీఎస్‌పీడీ మహిళ సమితీ తరపున గత 45 సంవత్సరాలుగా అనేక సేవ కార్యక్రమాలను చేపట్టామని, అందులో భాగంగా ఒడ్డుగుంపు పాఠశాల విద్యార్థులకు షూ అవసరమాని తెలుసుకొని, పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. అలాగే విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. పేద విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, తద్వారా వారికి తగిన సేవ కార్యక్రమాలు చేపడతామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌కెం జె.జ్యోతి, మహిళ సమితీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులు వేద్దాం

**- మట్టి విగ్రహాలతో చవితి ఉత్సవాలు జరుపుకుందాం**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, ఆగస్టు 26 - ప్రభాతవార్త:**

మట్టి విగ్రహాలతో వినాయకచవితి పండుగ జరుపుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులువేద్దామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిధిలోని పలు సెంటర్లలో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కూనంనేని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్ర హాలతోనే పండగ జరుపుకోవాలని, కెమికల్స్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్ర హాలను ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహించడం కారణంగా పర్యావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సంస్థల చొరవతో ప్రజల్లో అవగాహన పెరుగుతోందని, మరింత ప్రచారం కల్పించడం ద్వారా మట్టివిగ్రహాల ఏర్పాటును విస్తృతం చేయాలన్నారు. కాలుష్యం పెరగడంతో వాతావరణంలో సమతుల్యత లోపించి ఉపద్రవాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు, కాలుష్య నివారణ ప్రతిఒక్కరి బాధ్యతని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మూడువేల మట్టివిగ్రహాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గ పరిధిలో గణేష్ మంటపాలు వద్ద పారిశుధ్యపనులు చేపట్టాలని, విద్యుత్ సౌకర్యంకల్పించాలను, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో చోటుచేసుకోకుండా పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలని సూచించారు. పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలను శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, అధికారులు అహ్మద్, వీరభద్రా చారి, రంగ ప్రసాద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ఎస్ కె ఫహీమ్, గెద్దాడు నగేష్, కేశవరావు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, దుర్గ, సతీష్ బాబు, నర్సింహా, అజీజ్, నీడల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఐడీవోసీలో మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు

**కొత్తగూడెం, ఆగస్టు 26 - ప్రభాతవార్త:**



నేషనల్ స్పోర్ట్స్ డే సంబురాల్లో భాగంగా ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం మహిళా ఉద్యోగులకు చెస్, క్యారం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారుగా 50 మంది మహిళా ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. డీఆర్డీవో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన పాల్గొని ఈ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీవో సంజీవరావు, డీవైఎస్వో పరంధామరెడ్డి, జిల్లా మహిళా సంక్షేమాధికారి స్వర్ణలత లెనీనా, ఎస్జీఎఫ్ సెక్రటరీ నరేష్, పీడీ పూర్ణచందర్‌రావు, చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపీకృష్ణ, ఆర్చరీ కోచ్ కల్యాణ్, రైఫిల్ షూటింగ్ కోచ్ అబ్దుల్ నబీ పాల్గొన్నారు.



# స్వచ్ఛమిత్ర కార్మికులకు జీతాలు పెంచాలి

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:**




స్వచ్ఛమిత్ర కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం వారి అకౌంట్లోనే వేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక పాత కొత్తగూడెం పాఠశాల ఎంఈఒ కార్యాలయం ముందు స్వచ్ఛ మిత్ర కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన ప్రతి పత్రాన్ని సంబంధిత అధికారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ మాట్లాడుతూ... స్వచ్ఛమిత్ర కార్మికులకు కనీస వేతనం 26 000 అమలు చేయాలని, ప్రస్తుతం 3000 నుండి 6000 వరకు వారికి ఇస్తున్న గౌరవేతనాన్ని వారు ఎకౌంట్లోనే జమ చేసే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛమిత్ర కొత్తగూడెం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు. సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో మట్టి గణనాధుల పంపిణీ

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:**



భాద్రపద మాసంలో సర్వజనులు తమ తమ కష్టాలను తొలగించుకునేందుకు సంతోషంగా జరుపుకునేటువంటి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణమునందు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మీ ఆధ్వర్యంలో 8 అంగుళాల మట్టి గణపతుల విగ్రహాలను కలెక్టరేట్లోని వివిధ శాఖల ఉద్యోగులకు పంపిణీ




చేశారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మీల చేతుల మీదుగా రైల్వే స్టేషన్ ప్రాంగణంలో 8 అంగుళాల మట్టి గణపతుల విగ్రహాలను కొత్తగూడెం ప్రజలకు పంపిణీ చేయడం జరిగినది.

# విద్యార్థుల చేతుల మీదుగా మట్టి వినాయకుల పంపిణీ

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:**



దేవాదాయ ధర్మాదాయ శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణం, మండలం వేంచేసియున్న శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానంలో ఈ నెల 27 నుంచి వచ్చేనెల 6వ తేదీ వరకు 11 రోజుల పాటు శ్రీ గణపతి నవరాత్ర బ్రహ్మోత్స వములు జరుపబడునని ఆలయ ఈవో రజినికుమారి తెలిపారు. ఈ సందర్భముగా బుధవారం ఉదయం.09:30 నిమిషాలకు కలశస్థాపన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించేస్తారని, ఈ కార్యక్రమములో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించి, తీర్థ ప్రసాదములు స్వీకరించగలరని కోరారు. కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల మేరకు పొల్యూషన్ బోర్డ్ సహకారంతో దేవాలయంలో, ఎస్ఏఆర్టీ స్కూల్, వివేకానంద విద్యాలయం విద్యార్థుల చేత మట్టి వినాయకులు పంపిణీ జరిగిందని అన్నారు. ఈ కార్యకమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం

**రుద్రంపూర్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:**




కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేరు వేరు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం యొక్క స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జిఎం కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల యొక్క అమలుకు సాధ్యసాధ్యలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించవదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ నందు కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్, పాల్గొన్నారు. ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్స్ , జి. సీత రామరాజు, పోశం శ్రీనివాస్ పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, జెవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహతో, డిజిఎం (ఈ ఎం) జెవిఆర్ సి.హెచ్.పి కే. సోమశేఖర్, డిజిఎం (ఈ ఎం) ఏరియా వర్క్ షాప్ టి శ్రీకాంత్, ఏరియా స్టోర్స్ ఇంచార్జ్ లక్ష్మణమూర్తి, ఇంచార్జ్ ఆర్.సి. హెచ్.పి ఎస్.కే.కరీముల్లా, మెడికల్ సూపరింటెంట్ ఎం.పరశురాములు, డివైపిఎం (పర్సనల్) గోవర్ధన హరీష్, మేనేజ్మెంట్ ట్రైనీ (పర్సనల్) డి.కావ్య, ఇతర పర్సనల్ డిపార్ట్మెంట్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను అందజేసిన ఎమ్మెల్యే కూనంనేని

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ ఆధ్వర్యంలో వారి కుమారులు దైవ అశ్వంత్ సహకారంతో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే షాబీర్ పాషా, సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండాల విజయభాస్కర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కొదుమూరి కోటేశ్వరరావు, జిల్లా




పొలిటికల్ కమిటీ చైర్మన్ కూరా శ్రీధర్, వాణిజ్య విభాగ చైర్మన్ దార ధీరజ్ ఆర్యవైశ్య సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ నరేంద్రుల హేమంత్,పాల్గొన్నారు.

## తెల్లవాగు చెరువు తూము మరమ్మతులు చెయ్యాలి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

ములకలపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త :

తెల్లవాగు చెరువు కుడి కాలువ తూము రిపేరు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పూసుగూడెంలో తెల్లవాగు చెరువు సందర్శించి సుమారు 415 ఎకరాలు సాగుకు ఉపయోగపడే తెల్లవాగు చెరువు కుడి కాలువ తూము లీకయి మూడు రోజులవుతున్నఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని, తూము లీకు ద్వారా చెరువులో నీళ్ల మొత్తం వృధాగా పోతున్నాయని వర్షాకాలం అనంతరం పంటలకు సాగునీరు అందకుండా పోయే ప్రమాదం ఉన్నదన్నారు. సుమారు 415 ఎకరాలు ఈ చెరువుపై ఆధారపడి రైతులు సాగు చేస్తున్నారని, ఇప్పటికే పంటలు వేసినందున వర్షాభావ పరిస్థితులు



ఎదురైతే చెరువులో నీరులేక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నదని, వెంటనే సంబంధిత అధికారులు తూమును రిపేర్ చేసి వృధాగా పోతున్న నీటిని ఆపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు మాలోత్ రావుజ, పోడియం వెంకటేశ్వర్లు, తేజావత్ జగ్గు, పులి వెంకటేశ్వర్లు, దుబ్బా వెంకటేశ్వర్లు, రామ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణనాధులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ టౌన్, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

గత 50 సంవత్సరాల నుండి పాల్వంచ వర్తక సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న గణపతి నవరాత్రి మహోత్సవముల కోసం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా, కార్పొరేషన్, కమిషనర్ సుజాత, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, టౌన్ ఎస్సై సుమన్‌ల చేతుల మీదుగా మట్టి గణపతుల విగ్రహాలను అందజేశారు. బుధవారం ప్రతిష్టించబోయే వర్తక సంఘం విఘ్నేశ్వర స్వామి వారి పందిరి దగ్గరికి వచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు తీసుకొని వెళ్లగలరని ఆహ్వానించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో వర్తక సంఘం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ఉప్పుశెట్టి రాకేష్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, ఉత్సవ కమిటీ జాయింట్ సెక్రెటరీ, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## కొత్వాల నారాయణ వర్ధంతి

పాల్వంచ టౌన్, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తండ్రి కొత్వాల నారాయణ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో జరిగిన సంవత్సరీకం కార్యక్రమంలో కుమారులు,కుమార్తెలు,కోడళ్ళు అల్లుళ్ళు,మనుమలు మనుమరాలు,కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు చేయించారు. అనంతరం అన్నసంతర్పణ జరిపారు. ఈ కార్యక్రమంలో కొత్వాల నారాయణ కుమారులు కొత్వాల సత్యనారాయణ, నరసింహారావు, శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, అల్లుళ్ల దోర్నాల పాపారావు, పరిటాల



విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వినాయక మట్టి ప్రతిమల పంపిణీ చేసిన రమేష్ రాథోడ్,..





పాల్వంచ టౌన్, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణ పరిధిలో అక్షయ మోటార్స్ ఎలక్ట్రీకల్ బైక్ షో రూమ్ ముందు గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వినాయక మట్టి ప్రతిమల పంపిణీ జరిగింది, ఈ కార్యక్రమంలో ములకలపల్లి తహసీల్దార్ భూక్య గన్యా నాయక్, రమేష్ రాథోడ్ లచే మొక్కలను ప్రేమించి, విరివిగా నాటే మొక్కల ప్రేమికులు అయినా బాలినేని సత్యనారాయణ, గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షులు, పిట్టల వెంకన్న పాండురంగాపురం,ప్రకృతి ప్రేమికుడు మాలోత్ బాలు, హనుమంతు హరినాథ్ అకౌంట్ ఆఫీసర్ కేటీపియస్, విశ్వామిత్ర చౌహాన్ చుంచుపల్లి ప్రకృతి ప్రేమికుడులకు సత్కారం జరిగింది,..అలాగే సంస్థ సామాజిక భాద్యతగా విపరీతంగా సౌండ్ వచ్చే డిజే వాడవద్దు అనీ, శాస్త్రం ఏమి చెప్పిందో దాని ప్రకారం పర్యావరణహిత విగ్రహాలు పెట్టాలని, జీవ వైవిధ్యం కాపాడాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో టి ఎస్ టి టి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి సపావత్ బాలకృష్ణ చౌహాన్,శంకర్, శంకర్ రాథోడ్ మూడ్ చిరంజీవి, జయరాం తదితరులు పాల్గోన్నారు




## రామచంద్ర కాలేజీలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 26 – ప్రభాతవార్త:



శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణచందర్రావు మాట్లాడుతూ... వినాయక ఉత్సవాలనేవి భారతదేశానికి స్వతంత్రానికి పూర్వము ఘనంగా నిర్వహించడం జరిగిందని అప్పటినుండి భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వివరించడం జరిగింది. అదేవిధంగా వినాయకుని 21 పత్రుల తోటి పూజించడం వల్ల ఇండ్లలోని క్రిమి కీటకాలు నశిస్తాయని మరియు శ్వాసకోశ వ్యాధులు ఏమైనా ఉన్నట్లయితే నయమైతాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ సునీత, డాక్టర్ బట్టు వెంకన్న, డాక్టర్ వెంకట్, డాక్టర్ రజిని, డాక్టర్ మధు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివ జ్యోతి, అరుణ, శ్రీలత, వెంకటరమణ, రేమ దిలావర్, సరస్వతి, కార్తీక్, సైదులు, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన కనకేష్ పటేల్

పాల్వంచ టౌన్, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

పాల్వంచలోని కిన్నెరసాని రోడ్ఓ ఉన్న ఆర్ఆర్ నేత్రాలయ కంటి హాస్పటల్ ఏర్పాటుచేసి 9 వసంతాలు పూర్తిచేసుకుని 10 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన వినాయక మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ... ఆర్ఆర్ నేత్రాలయ కంటీ హాస్పిటల్ పాల్వంచలో ఏర్పాటు చేసి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయినదని ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో చాలామంది పేదలకు ఉచిత కంటే ఆపరేషన్లు చేసినారని ఈ ఉచిత ఆపరేషన్లు చేసినటువంటి డాక్టర్ అలుమోలు భగవాన్, డాక్టర్ వనపర్తి హరికృష్ణ, డాక్టర్ అశోక్ లకు పేద ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాని హాస్పిటల్ ఏర్పాటు చేసి తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రాంత ప్రజలకు మూడు రోజులు అనగా 26 నుండి 28 వరకు ఉచిత కంటి పరీక్షా శిబిరం ఏర్పాటు చేశారని ఈ యొక్క శిబిరం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎటువంటి డబ్బులు లేకుండా కంప్యూటర్ పై ఉచిత కంటి పరీక్షలు చేస్తారని ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్లమోలు భగవాన్, డాక్టర్ వనపర్తి హరికృష్ణ, డాక్టర్ అశోక్, చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, కేసరి రాజేష్, కొండపల్లి సతీష్, సిద్ధాని సూర్య, చింతమల్ల గ్లోరీ, బాహటం సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



# జంగా గురునాథరెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

ఎర్రుపాలెం, ఆగస్టు 26, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణకు, మట్టి వినాయక విగ్రహాల వల్ల రంగుల కలుషితమైన ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడకం తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుందని బీసీ కాలనీ ప్రధానోపాధ్యాయులు జంగా గురునాథ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వద్ద మంగళవారం వినాయక చవితి పండగ సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలను జంగ గురునాథ్ రెడ్డి, హై కేర్



హాస్పిటల్ అధినేత ఎండి ప్రవీణ్ రెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి,దాతలు దంతాల. శివకుమార్ శీలం.నాగభూషణ్ రెడ్డి, కుటుంబరావు, నరసింహారెడ్డి,సహకారంతో 400 మట్టి వినాయక ప్రతిమలను వారి చేతుల మీదుగా ప్రజలకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టక్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాలను పూజించడం, నిమజ్జనంలో నీరు లో కలుషితమై పర్యావరణానికి ముప్పుగా మారుతుందని అందుకే గణేష్ ఉత్సవాల్లో మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని దేశంతో మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకటేశ్వర్ రెడ్డి, గూడూరు సత్యనారాయణరెడ్డి, నీలం వెంకట్, గుర్రాల నాగభూషణ్ రెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, మర్రి.వీర్రాజు,వేమిరెడ్డి విజయరెడ్డి, యన్నం శివ,వీసం. సంతోష్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం

- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.మధు

బోనకల్, ప్రభాతవార్త :





ప్రపంచ మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారమని మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు తెలిపారు. మండలంలోని ముష్టికుంట్ల పురమ్మతల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సంగాపు దుర్గాప్రసాద్ సహకారంతో రూ.25 వేల వ్యయంతో 50 పనస మొక్కలను నాటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మధు హాజరై స్థానిక ఎస్ఐ పొదిలి వెంకన్నతో కలిసి ఆయన పనస మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డి మధు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రజలందరీ బాధ్యత అని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి రేపటి తరాలకు అందించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. గ్రామం పట్ల అభిమానంతో సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్న సంగాపు దుర్గాప్రసాద్ ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సంగాపు తిరుపతయ్య, సంగాపు వెంకటనారాయణల జ్ఞాపకార్థం సంగాపు దుర్గాప్రసాద్ రూ.50 వేల వ్యయంతో 25 బల్లలను గ్రామంలోని ప్రధాన కూడళ్లలో వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ సైదులు, చిట్టెశెట్టి రాము, సంగాపు శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు బంధం శ్రీనివాసరావు కందికొండ శ్రీనివాసరావు, టిఆర్ఎస్ నాయకులు చల్లిప్రసాదరావు, సిపిఐ నాయకులు బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఎం ధర్తీ అభాజాన్‌లో భాగంగా గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

- అధికారులు సమిష్టి కృషితో అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, ఆగస్టు 26 - ప్రభాతవార్త:




ఏజెన్సీ ఏరియాలోని మారుమూల దట్టమైన అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు పీఎం ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ ఉత్కర్ష అభియాన్ పథకంలో భాగంగా గిరిజనులను చైతన్యపరిచి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఇతర అధికారులతో పీఎం ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి తీసుకోవలసిన కార్యాచరణ పై వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారుల చేత పిఎం ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ ఉత్కర్ష అభియాన్ కి సంబంధించిన ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియా పరిధిలోని మారుమూల గ్రామాలు ఎక్కువగా ఉన్న 19 మండలాలలోని 134 గ్రామాలలో పిఎం ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ ఉత్కర్ష అభియాన్ పథకం పగడ్బందీగా అమలు చేయడానికి జిల్లా స్థాయి అధికారులకు హైదరాబాదులోని నిమ్స్ మిక్ (ఎన్ ఐ ఎన్ ఎస్ ఎం ఈ) కేంద్రంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం అందించడం జరిగిందని, జిల్లాస్థాయి కమిటీ సభ్యులు మండల స్థాయిలో బ్లాకుల వారీగా కమిటీలు ఏర్పాటు చేసి వారికి శిక్షణ అందించి ఆ గ్రామాలలోని ప్రజలకు వారికి కావలసిన మౌలిక వసతుల గురించి అవగాహన కల్పించి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యంగా ఆ గ్రామాలలోని గిరిజనులకు విద్య, వైద్యం, రూరల్ డెవలప్మెంట్, ఐ సి డి ఎస్, ఫారెస్ట్, జల్ జీవన్ మిషన్, గిరిజన సంక్షేమ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా గ్రామాలలో చేపట్టవలసిన మౌలిక వసతులపై ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ప్రజలందరికీ ఆ శాఖల ద్వారా వారు లబ్ది పొందేలా చూడాలని అన్నారు. మండలం లెవెల్ కమిటీ సభ్యులు ఇంటింటికి తిరిగి గిరిజనులకు ఈ పథకాల గురించి అవగాహన కల్పించి ఆ గ్రామంలోని పెద్దలను గిరిజనులను ఒకచోట చేర్చి గ్రామసభలో ఆ గిరిజనులకు కావలసిన మౌలిక వసతులు ముఖ్యంగా విద్యా వైద్యం, మంచినీటి సౌకర్యం, కరెంటు, గ్రామంలోని రోడ్లు, అటవీ శాఖ సంబంధించిన పోడు పట్టాలు, గిరిజన సంక్షేమ శాఖ, రూరల్ డెవలప్మెంట్ ద్వారా వారికి కావలసిన సంక్షేమ పథకాలు,గిరిజన రైతులకు జల్ జీవన్ మిషన్ ద్వారా కావలసిన సదుపాయాలు ఇతర పథకాల గురించి వారికి అవగాహన కలిగించాలని అన్నారు. ప్రతి శాఖల అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకొని ఈ కార్యక్రమంలో పాల్గొని ఎక్కువ శాతం గిరిజనులకు అన్ని రకాల సౌకర్యాలు కలిగేలా పగడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిఎంహెచ్ఓ విజయలక్ష్మీ, డీఈవో నాగలక్ష్మీ, ఏవో సున్నం రాంబాబు, ఐ సి డి ఎస్ పిడి స్వర్ణలత లేనినా, ఆర్డబ్ల్యూఎస్ డీఈ హరిలాల్ మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు...

- ఎస్‌జెకెఎం కళాశాల డైరెక్టర్ దండెం

ఎర్రుపాలెం, ఆగస్టు 26 ప్రభాతవార్త:




విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదివి విద్యతో ఉన్నత శిఖరాలు సాధించవచ్చునని ఎర్రుపాలెం సర్దార్ జమలాపురం కేశవరావు జూనియర్ కాలేజీ డైరెక్టర్ దండెం సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఏర్పాటు చేసిన కార్యక్రమం జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని జమలాపురం బాలాజీ భవనం నందు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల నుండి వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా సన్మానించారు.కాలేజీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జమలాపురం,రేమిడిచర్ల ఉన్నత పాఠశాల హెచ్ఎంలు జ్యోతి శ్రీ, శ్రీనివాసరావులు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్ లకు దూరంగా ఉంటూ విద్యను అభ్యసించాలన్నారు. మండల కేంద్రంలో మంచి వాతావరణంలో కళాశాలను నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న ఎస్ జె కె ఎమ్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మిరియాల శ్యాంప్రసాద్, నాగిరెడ్డి సౌజన్య రమేష్, ఎర్రబోలు నాగేశ్వరరావు, సామినేని గిరిధర్, గోపి సత్యనారాయణ, ఆకుల రవి, ఐలూరి శ్రీనివాస్ రెడ్డి, సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.




# పంట ధ్వంసం చేసిన నాగేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలి

- సిపిఐ మండల కార్యదర్శి యంగల

బోనకల్, ప్రభాతవార్త :



సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్ పంటను ధ్వంసం చేసిన నంజాల నాగేశ్వరరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని చొప్పకట్లపాలెంలో ధ్వంసమైన పంటను సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ జిల్లా కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుంటున్న కిలారి సురేష్ స్వాధీనంలో ఉన్న సాగుభూమిలో పంటను ధ్వంసం చేయడం దుర్మార్గమని అన్నారు. కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ నాగేశ్వరరావు వ్యవహరించే తీరు అన్యాయమన్నారు. పోలీసులు తక్షణమే నాగేశ్వరరావు అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పంటలను ధ్వంసం చేసే సంస్కృతి మంచిది కాదని, ఇటువంటి వారిపై తక్షణ చర్యలు తీసుకొని కట్టడి చేయాల్సిన అవసరం మండల పోలీసు అధికారులపై ఉందన్నారు.

# ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మహిళలు నైపుణ్యంతో లాభసాటి వ్యాపారాలను ప్రారంభించాలి
- వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణలు అందిస్తున్న మహిళా ప్రాంగణం సేవలు అభినందనీయం
- టేకులపల్లిలోని మహిళ ప్రాంగణంను సందర్శించి డ్రోన్ పైలెట్ శిక్షణ ప్రకియ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్






**ఖమ్మం, ఆగస్టు 26, ప్రభాతవార్త :**

మహిళలు లాభసాటి వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా బలోపేతం కావాలని, మరొకరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం నగరం టేకులపల్లి లోని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగిన కలెక్టర్, ప్రాంగణానికి కావలసిన మౌళిక సదుపాయాల గురించి మహిళా ప్రాంగణం మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణ టైలరింగ్, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ శిక్షణ, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, ట్యాలీ, అకౌంటింగ్, కంప్యూటర్, డీసీఏ, డీటీపీ, డ్రైవింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, వసతి గృహం, డైనింగ్ హాల్ లను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు వ్యవసాయ రంగంలో వినూత్న పద్దతుల ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు, స్వయం ఉపాధికి అందిస్తున్న డ్రోన్ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. డ్రోన్ పైలెట్ శిక్షణ వివరాలను మహిళలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..2047 నాటికి దేశానికి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే నేపథ్యంలో మన తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదిగి దేశాభివృద్ధికి మనం తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047 పాలసీతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల వర్క్ ఫోర్స్ పెరగడం చాలా కీలకమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో మహిళలను భాగస్వామ్యం చేయడం వల్ల ప్రగతి చాలా రెట్లు పెరుగుతుందని అన్నారు. వ్యాపారవేత్తలుగా మహిళలు ఎదిగితే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నర్సింగ్, కంప్యూటర్ విద్య, టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలతో పలు అంశాలు చర్చించానని, ఇక్కడ డ్రోన్ వాడకంపై కూడా శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. వ్యవసాయ రంగం ఖమ్మం జిల్లా ఆర్థిక వ్యవస్థకు కీలకమని, 6 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, సంవత్సరానికి సరాసరి 10 లక్షల ఎకరాలు సాగు అవుతాయని అన్నారు. ప్రస్తుతం రైతులకు కూలీలు దొరకడం లేదని, వ్యవసాయ రంగం యాంత్రికరణ వైపు వెళుతుందని, డ్రోన్ వినియోగిస్తే ఒక ఎకరం భూమిలో పురుగు మందు పిచికారీ 15 నిమిషాల్లో చల్లవచ్చని అన్నారు. ప్రస్తుతం డ్రోన్ ద్వారా మందులు పిచ్చికారీ చేయడానికి ఎకరానికి 500 రూపాయల వసూలు చేస్తే మన జిల్లాలో సంవత్సరానికి 150 కోట్ల వరకు గరిష్టంగా వ్యాపార అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. డ్రోన్ వాడకం వల్ల ఒక రోజు దాదాపు 15 వేల వరకు సంపాదించవచ్చని, నెలలో 20 రోజులు పని చేస్తే కలెక్టర్ కంటే 3 రెట్లు ఎక్కువ సంపాదించవచ్చని అన్నారు. నానో యూరియా వాడకం డ్రోన్ ద్వారా సాధ్యం అవుతుందని, రాబోయే రోజుల్లో డ్రోన్ వినియోగం పెరుగుతుందని అన్నారు. టీవి, సెల్ ఫోన్ లాగా డ్రోన్ కూడా రాబోయే రోజుల్లో సర్వ సాధారణం అవుతుందని అన్నారు. డ్రోన్ శిక్షణ తర్వాత అభ్యర్థులు తాము ఉపాధి పొందుతూ భవిష్యత్తులో మరొకరికి ఉపాధి అందించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో లాభార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని, కస్టమర్లలో నమ్మకం కలిగించాలని, వ్యాపారం చేసే సమయంలో మనకు దానిపై సంపూర్ణ అవగాహన ఉండాలని, ఆ దిశగా మన నైపుణ్యతను పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, సిబ్బంది సరస్వతి, స్పందన, మల్లిక, విజయ్ కుమార్, సుధీర్, సుకన్య, మోనిక, లాలయ్య, జయ, శారద, అనిత, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి తదితరులు ఉన్నారు.

# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం..

- జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్

**కొత్తగూడెం, ఆగస్టు 26 – ప్రభాతవార్త:**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో మంగళవారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాధలు అతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్అండ్‌బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్ళ, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ట్రైని కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ కొత్తగూడెం వెంకటేశ్వర్లు, డిఈ నాగేశ్వరావు, ఎన్ పి డిసి ఎల్ ఎస్. ఇ, మహేందర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్టీవో వెంకటరమణ, కొత్తగూడెం నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.







# నిఘా.. నేత్రం.. నిర్వహణ నామమాత్రం..

- నిద్దరోతున్న నిఘా నేత్రాలు
- పోలీసుల పై.. వెల్లువెత్తుతోన్న విమర్శలు

**కరకగూడెం, ప్రభాతవార్త:**





ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని ఏకంగా పోలీసులే చెబుతుండటం మనం చూస్తుంటాం. అసాంఘిక కార్యకలాపాలు, అరాచకాలను అడ్డుకట్టు వేయడానికి, దొంగతనాలు, ప్రమాదాలు జరిగినప్పుడు ఛేదించడానికి ఎంతగానో ఉపయోగపడే సీసీ కెమెరాలు నిరుపయోగంగా ఉంటున్నాయి. గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాధాన్యత వివరించి పోలీసులే వేలాది రూపాయలు వ్యాపారస్తులు, ఇతర వర్గాల వద్ద డబ్బులు జమ చేసి సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళ, రోడ్ల మీద ఏర్పాటు చేసి వాటి నిర్వహణ గాలికొదిలేశారు. దీంతో సీసీ కెమెరాలు ఎందుకూ పనిచేయకుండా పోతున్నాయి. పోలీస్ అధికారులు నూతనంగా పోస్టింగ్ చేపట్టిన వెంటనే గ్రామాల్లో సీసీ కెమెరాల ఆవశ్యకతను చెబుతూ ప్రజల సహకారంతో కెమెరాలు ఏర్పాటు చెయ్యడం సహజం.కానీ స్థానిక మండలం లోని పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. . పెట్టిన కొంతకాలం బాగానే ఉన్నా. అవి పాడైతే పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో స్థానిక మండలంలోని కొన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు అలంకారప్రాయంగా మిగిలిపోయాయి. ఇటీవలే మండలం లో దొంగతనాలు ఏక్కువవుతున్నాయి.ఎక్కువ గా రైతుల వస్తువులు మోటర్ లు ,జనరేటర్లు , ట్రాక్టర్ బ్యాటరీలు ఎత్తుకెళ్తున్నారు.ఘటనా స్థలిలో సీసీ కెమెరాలు ఉన్నా,అవి పనిచేయకపోవడంతో కేసును ఛేదించడం పోలీసులకు కష్టతరంగా మారుతుంది.ఇలా అనేక గ్రామాల్లో సీసీ కెమెరాలు నిరుపయోగంగా పడిఉన్నాయి. ప్రజలు ముందుకొచ్చి సీసీల ఏర్పాటులో భాగస్వాములైనా, పోలీసుల నిర్వాహణ లోపంతో పనిచేయకుండా పోయాయి. దీంతో పోలీసులు సీసీ కెమెరాల నిర్వహణపై దృష్టిపెట్టి గ్రామాల్లో నిరుపయోగంగా పడివున్న కెమెరాలను వినియోగంలోకి తీసుకురావాలని పోలీసులను ప్రజలు కోరుతున్నారు.

# మహిళా కాలేజీలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

**కొత్తగూడెం, ఆగస్టు 26 – ప్రభాతవార్త:**




స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో డిగ్రీలో కొత్తగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన విద్యార్థులను ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద గారు విచ్చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటుగా సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ కళాశాల ప్రవేశం అనేది విద్యార్థుల జీవితంలో ఒక కీలక మలుపు అని, ఈ కొత్త ప్రయాణంలో వారు మంచి ఆశలు లక్ష్యాలతో ముందుకు సాగాలని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను సామర్థ్యాలను గుర్తించి వెలికి తీయడమే ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశం అని, కనుక విద్యార్థినులు భయం వీడి స్నేహపూర్వక వాతావరణం లో విద్యను అభ్యసించి,విద్యతోపాటు పలు రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో సీనియర్ విద్యార్థినులు పలు జానపద,క్లాసికల్, సినీ గీతాలతో నృత్యాలను ప్రదర్శించి అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.



# నేటి నుంచి గణపతి ఉత్సవాలు

## - ముస్తాబవుతున్న మండపాలు

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 26 ప్రభాతవార్త:**





నవరాత్రి ఉత్సవాలకు బొజ్జ గణపయ్య సిద్ధమయ్యాడు. భక్తుల పూజలందుకునేందుకు కొలువుదీరాడు . బుధవారం నుండి వేడుకలు ప్రారంభించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో వాడవాడలా వినాయక విగ్రహాల ప్రతిష్టలకు సంబంధించిన పనులు చురుకుగా సాగుతున్నాయి. ఒకవైపు పలు రకాల బొజ్జ గణపతులు వివిధ ఆకృతుల్లో రూపుదిద్దుకున్నాయి. రెండు, మూడు నెలల నుంచే విగ్రహాల తయారీలో రాజస్థానీలు నిమగ్నమయ్యారు. వీటిని వివిధ ఆకృతుల్లో అత్యంత సుందరంగా తయారు చేశారు. విగ్రహాలను భారీ పరిమాణంలోనే కాదు, చిన్ని గణవతులు సహితం కనువిందు చేసేలా తయారు చేశారు. ఉత్సవాల మండపాల వద్ద నవరాత్రులు కనువిందు చేసేందుకు భారీ సెట్టింగులు రూపొందిస్తున్నారు. ఓ బొజ్జ గణపయ్యా.. నీ బంటు నేనయ్యాఖి అంటూ ఏ శుభకార్యానికైనా ముందు విఘ్నాలు కలగకుండా ఉండాలని ఉండ్రాల్లయ్యని అందరూ భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. 27న వినాయక చవితి పండుగను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకునేందుకు భక్తులు సిద్ధమయ్యారు. ఎంతో అందంగా ఆకర్షణీయంగా వివిధ రకాలుగా ఎంతో నైపుణ్యంతో కళాకారులు వినాయకుడి విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. ప్రతి వీధిలో వందిళ్ళు వేసి వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించడంతో పండుగా ఆరంభం కానుంది. పూజ సామాగ్రిలను పెద్దయెత్తున మార్కెట్లో విక్రయిస్తున్నారు. భక్తులు పూజ సామాగ్రిని కొనుగోలు చేసుకుంటున్నారు. మండపాలను ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించి సుందరంగా తీర్చిదిద్దారు . స్తంభాద్రి, కార్పొరేషన్ వారు స్వచ్ఛంద సంస్థలు గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయ కమిటీ వారు మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు ఖమ్మం నగరంలో 1200 పైగా విగ్రహాలను ప్రతిష్టించనున్నారు ఇలా ఉండగా రిక్కాబజార్ యువసేన శ్రీ బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్ పాల్గొని మొక్కలు నాటారు. అలాగే మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడటం మన అందరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ చాలా అవసరమని, ముందు తరాలకు మనం ఆహ్లాదకరమైన వాతావరణని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరామ్, చరణ్, అమన్, ముజీఫ్ , పవన్ , సోయెబ్ , గౌతమ్ తేజ , సాయి రోహిత్ , గ్రేస్మంత్ , ఫణీంద్ర , వీరభద్రం , సరిత తదితరులు పాల్గొన్నారు .




# మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ

## - మట్టి గణపతిని పూజించండి.. పర్యావరణాన్ని రక్షించండి..

## - ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు

**భద్రాచలం ఆగస్టు 26 ప్రభాతవార్త:**

వినాయక చవితి సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు మంగళవారం మట్టి గణపతి ప్రతిమలను ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. కృత్రిమ ,రంగులు, రసాయనాలతో కూడిన విగ్రహాలు పూజించి చెరువులలో, కాలువలలో నిమజ్జనం చేయడం వలన జల వనరులు కాలుష్యానికి గురవుతున్నాయని, తద్వారా జలాల్లో నివసించే జీవరాసులు మనుగడ కష్టమవుతుందని తెలిపారు. మదర్ తెరిసా ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ.. విష రసాయనాలతో, కృత్రిమ రంగులతో చేయబడిన విగ్రహాలను కాకుండా మట్టి గణపతి లను పూజించడం వలన పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగస్వాములు అవ్వాలని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించారురు. మొత్తం 500 వందల మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులు, కాలువలు, గోదారి జలాలు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన నీటి కాలుష్యం భూమి కాలుష్యం వాయు కాలుష్యం అయ్యి భవిష్యత్తులో జీవరాశుల మనుగడ , మనుషుల మనుగడకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాబాజీ , సాయి కుమార్, వంశీ , నవీన్ , చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎలైట్ అకాడమీపై చర్యలు తీసుకోవాలి

## - అకాడమీలతో సిండికేట్ అయిన జూనియర్ కళాశాలలకు నోటీసులు జారీ చేయాలి

## - విద్యార్థులతో కలిసి ఆందోళన చేపట్టిన భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 26, ప్రభాతవార్త:**






తప్పుడు పద్ధతుల్లో నిర్వహిస్తున్న నీట్ అకాడమీలపై చర్యలు తీసుకోవాలని, అకాడమీ లతో సిండికేట్ అయిన జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నయాబజార్ కళాశాల ఎదుట భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డిఎస్ఎఫ్ఐ), ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్ఆర్ ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడి అకాడమీ మోసాలపై ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్మీడియట్ కళాశాల నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న అకాడమీలపై జిల్లా కలెక్టర్ చర్యలకు ఆదేశించాలని డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు బి వీరభద్రం డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ మైసమ్మ గుడి వద్ద ఉన్న ఎలైట్ అకాడమీ కోచింగ్ సెంటర్లో ఇంటర్మీడియట్ తరగతుల నిర్వహిస్తున్నారని, బోర్డు నుంచి ఎటువంటి అనుమతులు లేనప్పటికీ తరగతులు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఒక జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు చేసి తమ అకాడమీలో క్లాసులు ఎలా నిర్వహిస్తున్నారని అన్నారు. విద్యార్థులను ఫీజులు చెల్లించాలని వేధిస్తున్నారని, తల్లిదండ్రులకు పదే పొందే ఫోన్లు చేస్తున్నారని అన్నారు. తక్షణమే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జూనియర్ కళాశాలకు నోటీసులు జారీ చేయాలని కోరారు. ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనల ప్రకారం బైపిసి మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం మొత్తం కలిపి 44 ప్లస్ 44 అడ్మిషన్లు మాత్రమే తీసుకోవాలని, ఎంపీసీలో పూర్తి శాతం అడ్మిషన్లు పూర్తవక పోతే మరికొన్ని అడ్మిషన్లు బైపీసీలో తీసుకోవచ్చని, అంతకు అదనంగా అడ్మిషన్లు తీసుకోవాలంటే బోర్డు నుండి అదనపు సెక్షన్లకు అనుమతి తీసుకోవాలని అన్నారు. కానీ ఈ నిబంధనలేవీ పాటించకుండా సుమారు 400 మంది విద్యార్థులతో వేరువేరు కళాశాలలో అడ్మిషన్లు చేసి అకాడమీల్లో తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు. అకాడమీలపై చర్యలు తీసుకునేంతవరకు డిఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రవళి, సృజన, సర్కార్, వినీత, వాహిని తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

## - జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి

**ఖమ్మం, ఆగస్టు 26, ప్రభాతవార్త :**

గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి మాట్లాడుతూ..ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడుతుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది, బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని డిఎంహెచ్ఓ తెలిపారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని, లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని, ఏ స్కానింగ్ కేంద్రంలో అధికంగా స్కానింగ్ లు అవుతున్నాయో పరిశీలించి



ఆకస్మిక తనిఖీలు చేయాలని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా ప్రజల్లో ఆడపిల్ల అదృష్టమనే అవగాహనతో పాటు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. పోస్టర్లు, కరపత్రాల ద్వారా చట్టం పై అవగాహన, ఆడపిల్లలు మగపిల్లలతో సమానమేనని, అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారనే విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గర్భిణీ లపై అంగన్వాడీ, ఆశా లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కువగా 5, 6 వ నెలల్లో అబార్షన్ లకు అవకాశం ఉంటుందని, వీరు పరీక్షలకు వచ్చేలా ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, పీవో ఎంసిహెచ్ డా. చందు నాయక్, పీవో ఎన్సివి డా. పి. వెంకట రమణ, ఏడి కె. శ్రీనివాసరావు, డిఎంసి ఎస్డీ. సమ్రీన్, జాగృతి ఎన్జిఓ ఎం. కుముదిని, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు డిపోమేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి

### - డిపోఎదుట జేఏసీ నాయకుల ఆందోళన

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26 :

మణుగూరు ఆర్టీసీ డిపోలో టిమ్ రాని డ్రైవర్లను డిపోమేనేజర్ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, దానికారణంగానే డిపోడ్రైవర్ ఆర్ఎం కార్యాలయంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని, డిపోమేనేజర్ వేదింపులే కారణమని ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని మణుగూరు ఆర్టీసీ డిపోజేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మణుగూరు డిపోఎదుట జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిపోమేనేజర్ గతంలో మహిళా కండక్టర్‌ను కూడా ఇబ్బందులకు గురిచేశాడని అన్నారు. మణుగూరు



డిపోమేనేజర్ వేదింపుల కారణంగా సోమవారం ఖమ్మం ఆర్ఎం ఆఫీసుకు వెళ్లి అక్కడ మనోవేదనకు గురైన ఎస్కే సైదులు సాహెబ్ ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని అన్నారు. ఇందుకు నిరసనగా డిపోఎదుట జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటి సుధాకర్, పి.అచ్చారావు, కేవీ.రామారావు, సీహెచ్.లింగయ్య, ఎస్ఆర్.బాబు, మధు, తదితరులు పాల్గొన్నారు.




## మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని రక్షించండి

### - ఎఫ్ఆర్వో తేజస్వీని

పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 26:



మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని రక్షించుదాం అని ఇ బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారిని తేజస్వి అన్నారు. గణేశ్ నవరాత్రి వేడుకల సందర్భంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్లో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఏడూళ్ళ బయ్యారం ఎఫ్ఆర్వో తేజస్వీని మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఒపి) విగ్రహాలు నీటి వనరులను తీవ్రంగా కాలుష్యం చేస్తుండగా,వాటి రసాయనాలు జలజీవులను నాశనం చేస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారని అన్నారు.ఇటువంటి నేపథ్యంలో మట్టి గణపతిని ప్రతిష్ఠించడం వలన నీటి వనరులు కాపాడటమే కాకుండా పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు.గణపతి విగ్రహాలను సహజ మట్టితో తయారు చేసి,పండుగ అనంతరం గృహం, తోటలలో నీటిలో నిమజ్జనం చేసి ప్రకృతి సమతుల్యం నిలబెట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వోలు వెంకటేశ్వర్లు, అరుణ, ఎఫ్ఎస్వో వెంకటమ్మ, బీట్ ఆఫీసర్లు రాణి, శశిరేఖ, ఆదిత్య, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ప్రగతిని కాపాడలేని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు

### - మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి




మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26 :

సింగరేణి సంస్థ ప్రగతిని, కార్మికుల సంక్షేమం, హక్కులను గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కాపాడలేకపోతున్నాయని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో అనేకరకాల హామీలిచ్చి గద్దెనెక్కిన గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు ఇచ్చిన హామీలు అమలులో పూర్తిగా విఫలం చెందాయన్నారు. సొంత ప్రయోజనాలు కాపాడుకునేందుకు రెండు సంఘాలు పాకులాడుతున్నాయని అన్నారు. సింగరేణి కార్మికుల హక్కులు, సంస్థ ప్రగతిని కాపాడేందుకే టీబీజీకేఎస్ ఉందని, సింగరేణి కార్మికుల సమస్యలపై వచ్చేనెల 2న ఛలో కొత్తగూడెం హెడ్‌ఆఫీసు ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మునిగెల నాగేశ్వరరావు, మస్తాన్, రామాచారి, ఇజ్రాయిల్, ముఖేష్‌కుమార్, మురళీకృష్ణ, రాజ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, కృష్ణ, వినయ్‌కుమార్, ఇమ్రాన్, రేవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు నిబద్ధతతో విధులు నిర్వహించాలి

### - సమిష్టికృషితో నిర్దేశిత లక్ష్యసాధనకు కృషిచేయాలి
### - నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలి
### - మణుగూరు ఏరియా మల్టీడిపార్ట్‌మెంట్ టీమ్స్ కన్వీనర్, ఏరియా జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26 :



ప్రతిఒక్కరు నిబద్ధతతో విధులు నిర్వహించాలని మణుగూరు ఏరియా మల్టీడిపార్ట్‌మెంట్ టీమ్స్ కన్వీనర్, ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా కేపీయూజీ మైన్, మణుగూరు ఓపెన్‌కాస్ట్ గనుల్లో మల్టీడిపార్ట్‌మెంట్ టీమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు.



సమిష్టికృషితో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి కృషిచేయాలని, నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తికి పాటుపడాలని, పనిప్రదేశాల్లో రక్షణకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. ఇతర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఆదర్శంగా నిలబడాలని అందుకు సింగరేణి సంస్థ ఉద్యోగులందరూ అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. 2025-26 సంవత్సరంలో వార్షిక ఉత్పత్తి లక్ష్యమైన 72మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషిచేయాలన్నారు. యంత్ర సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని పనిగంటలను సద్వినియోగం చేసుకొని, తక్కువ ఖర్చుతో ఎక్కువ బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు కృషిచేయాలన్నారు. తొలుత మన సంస్థ, మన గని, మన బాధ్యత అనే అంశాలపై సింగరేణి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం శ్రీనివాసచారి, ఏజీఎం(ఐఈడీ) సీహెచ్.రాంబాబు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, కేపీయూజీ మైన్ ఏజెంట్ వీరభద్రరావు, మణుగూరుఓసీ పీవో చంద్రశేఖర్, మేనేజర్లు బైరెడ్డి వెంకటేశ్వర్లు, నర్సింహారావు, సేఫ్టీ ఆఫీసర్ మధుబాబు, భాస్కర్‌రావు, వెల్ఫేర్ ఆఫీసర్ సాయిశ్వేత, సాయిమౌనిక, అడిషనల్ మేనేజర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పీవీకాలనీలో కుక్కలను, పశువులను నియంత్రించాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలో కుక్కలను, పశువులను నియంత్రించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ బ్రాంచి సెక్రెటరీ వి.వెంకటరత్నం కోరారు. ఆయన మంగళవారం పీవీకాలనీలో విలేకరులతో మాట్లాడారు. పీవీకాలనీ రోడ్లపై పశువులు అనునిత్యం సంచరించడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఎంతో మంది వాహనదారులు ప్రమాదాలబారినపడి తీవ్రంగా గాయపడ్డారన్నారు. భద్రాద్రి స్టేడియంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, వాకర్స్ ఎంతగానో భయపడుతున్నారన్నారు. ఇప్పటికైనా సింగరేణి సంస్థ యాజమాన్యం కుక్కలు, పశువుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎం.లక్ష్మణరావు, ప్రభాకర్‌రావు, నెల్సన్‌రాజు, సాయి, కృష్ణ, సుమన్, శ్రీకాంత్, భద్రయ్య, కిరణ్‌కుమార్, బుచ్చిరెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.

## ఎకోఫ్రెండ్లీ గణేష్ విగ్రహాలు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26 :

మణుగూరు ఎక్సలెంట్ హైస్కూల్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వయంగా ఎకోఫ్రెండ్లీ విగ్రహాలు తయారుచేసినట్లు కరస్పాండెంట్ ఖాదర్ మంగళవారం తెలిపారు. విద్యార్థులకు పర్యావరణపరిరక్షణపై అవగాహన కల్పించేందుకు చిన్నవయస్సులోనే పర్యావరణాన్ని కాపాడే అలవాటు పెంపొందించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు, ఈ కార్యక్రమంలో ద్వారా ఎకోఫ్రెండ్లీ గణేష్-గ్రీన్‌ఫెస్టివల్ అనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్




ఎండీ.యూసఫ్‌షరీఫ్, డైరెక్టర్ యాకూబ్‌షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న ప్రభుత్వ ఐటీఐలో జాబ్‌మేళా

### - మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ జి.రవి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26 :

మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 29న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ జి.రవి తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న ఎస్ఎంఎస్ కంపెనీలో టెక్నీషియన్లు, ఆపరేటర్లు ట్రెనింగ్ ఉద్యోగాల కోసం ఈ జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఎంఎస్ కంపెనీకి చెందిన ప్రతినిధులు నేరుగా విచ్చేసి



అభ్యర్థులను ఎంపికచేయడం జరుగుతుందన్నారు. ఈ జాబ్‌మేళాకు ఐటీఐ పూర్తిచేసిన ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్(సివిల్) సర్వేయర్, డీజిల్ మెకానిక్, మోటార్‌మెకానిక్ పూర్తిచేసిన అభ్యర్థులు హాజరుకావాలన్నారు. 18 నుంచి 25సంవత్సరాలలోపు వయస్సు ఉన్నవారు మాత్రమే అర్హులని తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 29న ఉదయం 9గంటలకు జాబ్‌మేళాకు హాజరుకావాలని ఆయన తెలిపారు.

# దండాలయ్యా... ఉండ్రాళ్ళయ్యా..

- నేడు వినాయక చవితి
- కొలువుదీరనున్న గణనాథులు
- తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు
- వినాయక చవితికి సిద్ధమైన మంటపాలు

కొత్తగూడెం, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

"దండాలయ్యా... ఉండ్రాళ్లయ్యా.. దయుంచయ్యా దేవా... నీ అండా దండా ఉండాలయ్యా... దీవించయ్యా దేవా..." అంటూ మంటపాల వద్ద వినాయకుని పాటలు మారుమోగనున్నాయి. లంబోదరుడిని కొలువు దీర్చేందుకు మంటపాలు సిద్ధం చేశారు. ఆపద మొక్కుల వాడు, ముందు పూజలు అందుకునే గణనాథుడిని అన్ని ఏరియాలు, వార్డులు, కాలనీల్లో కొలువుదీర్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. వినాయక చవితి... భారతీయుల అతి ముఖ్య పండుగలలో ఇది ఒక పండుగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపదమాసం శుక్ల చతుర్థి మద్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. హిందూ ధర్మశాస్త్రాలు ప్రతీరోజూ వేద శ్లోకాలు, పూజలు జరుగుతాయి. వినాయక చతుర్థి అని కూడా పిలువబడే గణేష్ చతుర్థి. భారతదేశం అంతటా ముఖ్యంగా మహారాష్ట్రలో జరుపుకునే అత్యంత ముఖ్యమైన హిందూ పండులలో ఒకటి. ఇది జానఒనం, శ్రేయస్సు, అదృష్టానికి దేవుడు అయిన గణేశుడి జననాన్ని సూచిస్తుంది. జిల్లా వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు భక్తులు, మంటపాల నిర్వాహకులు, హిందువులు అందరూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం నాడు స్వామివారిని కొలువుదీర్చి తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించిన తర్వాత సెప్టెంబర్ 6వ తేదీన నిమజ్జనం చేయనున్నారు. మంటపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే వినాయక విగ్రహాలను మంటపాలకు తరలించారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అనుమతులు తప్పని అని చెప్పడంతో ఆన్‌లైన్‌లో మంటపాల నిర్వాహకులు అనుమతులు తీసుకున్నారు. అదే విధంగా ప్రభుత్వం మంటపాలకు ఉచిత విద్యుత్‌ను అందించనుండటంతో నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అధికారులు తగిన సూచనలు చేస్తున్నారు.

## - విఘ్నేశ్వరుని కథ...

సూత మహాముని శౌనకాది మహా మునులకు విఘ్నేశ్వరుని కథ ఇలా చెప్పాడు.

పూర్వం గజ రూపం కల రాక్షసుడొకడు పరమ శివుని కొరకు ఘోరమైన తపస్సు చేసాడు. అతని తపస్సుకు మెచ్చి భక్త సులభుడైన పరమేశ్వరుడు ప్రత్యక్షమై "భక్తా! నీ కోరికేమి?" అని అడుగగా, ఆ రాక్షసుడు, స్వామీ! నీవు ఎల్లప్పుడూ నా ఉదరం నందే నివసించాలి అని కోరాడు. శివుడు అతని కోరికను మన్నించి, గజాసురుని కడుపులో ప్రవేశించి నివసించసాగాడు. కొద్ది రోజులకు పార్వతీ దేవికి ఈ విషయం తెలిసి చాలా విచారించి, మహా విష్ణువును ప్రార్థించి, "ఓ దేవదేవా! ఇంతకు ముందు కూడా మీరే నా భర్తను యుక్తితో భస్మాసురుని బారి నుంచి కాపాడారు. ఇప్పుడు కూడా మీరే ఏదైనా ఉపాయంతో, మహా శివుని కాపాడవలసింది" అని వేడుకుంది. శ్రీహరి ఆమెకు ధైర్యం చెప్పి పంపించి వేశాడు.

శ్రీహరి గంగిరెద్దు మేళమే సరైన ఉపాయంగా తలచి, నందీశ్వరుని గంగిరెద్దుగా, బ్రహ్మాది దేవతలను వివిధ వాయిద్యకారులుగా మార్చి, గజాసురుని పురానికి వెళ్లి సన్నాయి వాయిస్తూ, నందిని ఆడించారు. దానికి తన్మయుడైన గజాసురుడు "మీకేం కావాలో కోరుకోండి!" అనగా, విష్ణుమూర్తి "ఇది మహామైన నందీశ్వరుడు. శివుని వెతుక్కుంటూ వచ్చింది. కాబట్టి నీ దగ్గర ఉన్న శివుడిని ఇచ్చెయ్యి" అని అడిగాడు. వెంటనే ఆ కోరిక కోరింది వేరెవరో కాదు, సాక్షాత్తూ శ్రీ మహావిష్ణువే అని గ్రహించాడు. తనకిక మరణం తథ్యం అని గ్రహించి, శివునితో "నా శిరస్సును లోకమంతా ఆరాధించబడేటట్లుగా అనుగ్రహించి, నా చర్మం నీ వస్త్రంగా ధరించమని" వేడుకొన్నాడు.

అభయమిచ్చిన తరువాత, విష్ణుమూర్తి నందికి సైగ చేయగా, నంది తన కొమ్ములతో గజాసురుని చీల్చి చంపాడు. బయటకు వచ్చిన శివుడు శ్రీహరిని స్తుతించాడు. అప్పుడు విష్ణుమూర్తి "ఇలా అపాత్ర దానం చేయకూడదు. దుష్టులకిలాంటి వరాలిస్తే పాముకు పాలు పోసి పెంచినట్టవుతుంది" అని చెప్పి అంతర్థానమయ్యాడు.

## - వినాయక జననం...

కైలాసంలో పార్వతీ దేవి శివుని రాక గురించి విని, చాలా సంతోషించి, తల స్నానం చేయటానికై నలుగు పెట్టుకుంటూ, ఆ నలుగుతో ఒక బాలుని రూపాన్ని తయారు చేసి, ఆ బొమ్మకు ప్రాణం పోసి ద్వారం వద్ద కాపలాగా ఉంచి, ఎవరినీ రానివ్వ వద్దని చెప్పింది. ఆ బాలుడు సాక్షాత్తూ పరమేశ్వరునే ఎదుర్కొని తల్లి ఆనతి నెర వేర్చాడు. ఆ ధిక్కారానికి కోపం వచ్చిన పరమశివుడు అతని శిరచ్ఛేదంగావించి లోపలికి వెళ్లాడు.

అప్పటికే పార్వతీ దేవి స్నానం ముగించి చక్కగా అలంకరించుకుని, పతిదేవుని రాకకై ఎదురు చూస్తోంది. శివునికి ఎదురెల్లి ప్రియ సంభాషణలు చేస్తుండగా ద్వారం దగ్గర ఉన్న బాలుని విషయం వచ్చింది. శివుడు చేసిన పని విని ఎంతో దుఃఖించగా, శివుడు కూడా చింతించి, గజాసురుని శిరస్సును అతికించి ఆ బాలుని బ్రతికించాడు. అందువల్ల "గజాననుడు"గా పేరు పొందాడు. అతని వాహనం అనింద్యుడనే ఎలుక. గజాననుడు తల్లిదండ్రులను భక్తి శ్రద్ధలతో కొలిచేవాడు. కొన్నాళ్లకు పార్వతీ పరమేశ్వరులకు కుమార స్వామి పుట్టాడు. అతని వాహనం నెమలి. అతను మహా బలశాలి.

## - విఘ్నేశాధిపత్యం...

ఒక రోజు దేవతలు, మునులు పరమేశ్వరుని దగ్గరకు వెళ్లి "మాకు ఏ పనిచేసినా విఘ్నం రాకుండా కొలుచుకోవడానికి వీలుగా ఒక దేవుడిని కనికరించమని" కోరారు. ఆ పదవికి గజాననుడు, కుమార స్వామి ఇద్దరూ పోటీ పడ్డారు. ఆ సమస్య పరిష్కరించడానికి శివుడు, "మీలో ఎవరైతే ముల్లోకాలలోని అన్ని పుణ్య నదులలో స్నానం చేసి ముందు వస్తారో, వాళ్లే ఈ పదవికి అర్హులు" అన్నాడు. దానికి అంగీకరించిన కుమార స్వామి వెంటనే తన నెమలి వాహనమెక్కి వెళ్లి పోయాడు. గజాననుడు మాత్రం చిన్న బోయిన ముఖంతో "తండ్రీ! నా బలాబలాలు తెలిసీ మీరిలాంటి షరతు విధించటం సబబేనా? నేను మీ పాద సేవకుడిని కదా! నా మీద దయ తలచి ఏదైనా తరుణోపాయం చెప్పమని కోరాడు. అంతట శివుడు దయతో ఈ మంత్రం చెప్పాడు.

**"సక్కున్ నారాయణే త్యుక్త్వా పుమాన్ కల్పశత త్రయం! గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్ర!"**

కుమారా! ఇది నారాయణ మంత్రం! ఇది ఒకసారి జపిస్తే మూడు వందల కల్పాలు పుణ్య నదులలో స్నానం చేసినట్టవుతుంది. షరతు విధించిందీ తండ్రే, తరుణోపాయం చూపిందీ తండ్రే కాబట్టి, ఇంక తాను గెలవగలనో లేదో, కుమార స్వామి తిరుగుతూ ఉంటే నేను ఇక్కడే ఉండి ఎలా గెలుస్తాను? అని సందేహించకుండా, ఆ మంత్రం మీద భక్తి శ్రద్ధలతో జపించుచూ, మూడు మార్లు తల్లిదండ్రులకు ప్రదక్షిణ చేసి కైలాసంలోనే ఉండి పోయాడు.

అక్కడ కుమార స్వామికి, మూడు కోట్ల యాభై నదులలో, ఏ నదికెళ్లినా అప్పటికే గజాననుడు ఆ నదిలో స్నానం చేసి తనకెదురు వస్తున్నట్లు కనిపించే వాడు. అన్ని నదులూ తిరిగి, కైలాసానికి వచ్చేసరికి అన్నగారు, తండ్రి పక్కనే ఉన్నాడు. తన అహంకారానికి చింతించి, "తండ్రీ! అన్నగారి మహిమ తెలియక ఏదో అన్నాను. నన్ను క్షమించి అన్నకు ఆధిపత్యం ఇవ్వండీ" అన్నాడు.

ఆ విధంగా భాద్రపద శుద్ధ చవితి రోజు గజాననుడు, విఘ్నేశ్వరుడైనాడు. ఆ రోజు అన్ని దేశాల లోని భక్తులందరూ విఘ్నేశ్వరునికి అనేక రకాలైన పిండి వంటలు, కుడుములు, టెంకాయలు, పాలు, తేనె, అరటి పళ్లు, పానకం, వడ పప్పు సమర్పిస్తారు. విఘ్నేశ్వరుడు, తృప్తి పడి తిన్నంత తిని, తన వాహనానికి పెట్టి, తీసుకెళ్ల గలిగినంత తీసుకుని భుక్తాయాసంతో చీకటి పడే వేళకు కైలాసం చేరుకున్నాడు. ఎప్పటిలాగా తల్లి దండ్రులకు వంగి నమస్కారం చేయబోతే తన వల్ల కాలేదు. చేతులసలు నేల కానితేనా? పొట్ట వంగితేనా? అలా విఘ్నేశ్వరుడు అవస్థ పడుతుంటే, శివుని శిరస్సుపై ఉన్న చంద్రుడు పక పకా నవ్వాడు. చంద్రుని చూపు సోకి వినాయకుని పొట్ట పగిలి కుడుములన్నీదొర్లు కుంటూ బయటకు వస్తాయి. పార్వతీ దేవి దుఃఖించుచూ, చంద్రుని ఇలా శపించింది. "ఓరి పాపాత్ముడా! నీ చూపు తగిలి నా కొడుకు మరణించాడు. అందుకని నిన్ను చూసిన వాళ్లు, పాపాత్ములై నీలాపనిందలు పొందుతారు"...

## - ఏకవింశతి పత్రపూజ....

సుముఖాయనమః మాచీపత్రం పూజయామి!
గణాధిపాయ నమః బృహతీపత్రం పూజయామి!
ఉమాపుత్రాయ నమః బిల్వపత్రం పూజయామి!
గజాననాయ నమః దుర్వాయుగ్మం పూజయామి
హరసూనవేనమః దత్తూరపత్రం పూజయామి!
లంబోదరాయనమః బదరీపత్రం పూజయామి!
గుహాగ్రజాయనమః అపామార్గపత్రం పూజయామి!
గజకర్ణాయనమః తులసీపత్రం పూజయామి!
ఏకదంతాయ నమః చూతపత్రం పూజయామి!
వికటాయ నమః కరవీరపత్రం పూజయామి!
భిన్నదంతాయ నమః విష్ణుక్రాంతపత్రం పూజయామి!
వటవేనమః దాడిమీపత్రం పూజయామి!
సర్వేశ్వరాయనమః దేవదారుపత్రం పూజయామి!
ఫాలచంద్రాయ నమః మరువకపత్రం పూజయామి!
హేరంబాయనమః సింధువారపత్రం పూజయామి!
శూర్పకర్ణాయనమః జాజీపత్రం పూజయామి!
సురాగ్రజాయనమః గండకీపత్రం పూజయామి!
ఇభవక్త్రాయనమః శమీపత్రం పూజయామి!
వినాయకాయ నమః అశ్వత్థపత్రం పూజయామి!
సురసేవితాయ నమః అర్జునపత్రం పూజయామి!
కపిలాయ నమః అర్కపత్రం పూజయామి!
శ్రీ గణేశ్వరాయనమః ఏకవింశతి పత్రాణి పూజయామి!




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సిసి వేధింపులపై ఎమ్మెల్యేకు వినతి..

ఇల్లందు, ఆగస్టు 26, ప్రభాతవార్త:



మండలంలోని విఓఏలను సిసి వేధిస్తున్నదని మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. 21పిట్, సీఎస్పి బస్తీ, సంజయ్ నగర్లో బాధ్యతలు నిర్వహిస్తున్న సిసి స్వర్ణలత విఓఏలపై పని భారం, బత్తిడి, వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఎమ్మెల్యేకు తెలిపారు. ముఖ్యంగా తమ పనులను ఆన్లైన్ చేసినా కానీ గ్రేడింగ్ మార్చి, 2 క్లస్టర్స్ నుంచి 12 మందిని ఇబ్బందులు గురి చేస్తున్నదని ఆరోపించారు. సిసికి మరో ఉద్యోగి నరసింహారావు సహకరిస్తున్నట్లు ఆయనకు తెలిపారు. తమను ఇబ్బందులకు గురి చేస్తూ, వేతనాలు రాకుండా చేస్తున్న సిసి, ఆమెకు సహకరిస్తున్న వారిని వేరే మండలాలకు బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే పీడీతో మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, నవ్య, పృథ్వీరాజ్, జె శాంతమ్మ, కె పద్మ, పాపారావు, లత, బి సునీత, మోతిలాల్, పలువురు విఓఏ లు తదితరులు పాల్గొన్నారు.

# జిఎం కార్యాలయంలో మట్టి విగ్రహాల పంపిణీ

ఇల్లందు అర్బన్, ఆగస్టు 26, ప్రభాతవార్త :




పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలతోనే గణేష్ ని పూజ చేయాలన్న ఉద్దేశంతో సింగరేణి జియం కార్యాలయ ఆవరణలో సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఎస్ ఓ టు జీఎం రామస్వామి అధ్యక్షతన మంగళవారం ఉచితంగా ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ప్రజలందరికి సకల శుభాలనిచ్చే విజయ విఘ్నేశ్వరుడికి మన పురాణాలు శాస్త్రాల ప్రకారం మట్టి విగ్రహాలనే వినాయక నవరాత్రి ఉత్సవాలలో పూజించాలని అలాగే పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని. మట్టి వినాయక విగ్రహాల పుజలతోనే పుణ్య ఫలం లభిస్తుందని పండితులు పేర్కొంటున్నారు. కావున ప్రతి కుటుంబం మట్టి వినాయక విగ్రహాలతో పూజ చేయాలనీ తెలియచేసారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నందు పని చేసే ఉద్యోగులందరికీ వినాయక విగ్రహాలను ఈ వినాయక చవితికి ప్రత్యేకంగా తెప్పించి కార్మిక వాడలలో పట్టణంలోని వివిధ స్థలాలలో పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజియం(ఐఇ)గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు ఏరియా సేఫ్టీ జాకీర్ హుస్సేన్ డీజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం డీజిఎం సివిల్) రవి కుమార్, రామమూర్తి, యస్.దిలీప్ కుమార్, రామదాస్, శ్యాం ప్రసాద్, అజయ్ ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొనారు.

# బిజెపి నాయకుల హైడ్రామాను ఖండిరచిన కాంగ్రెస్ నాయకులు

**దమ్మపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట నియోజకవర్గంలో జరిగినటువంటి బిజెపి నాయకుల హైడ్రామాను దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండిరచారు. మంగళవారం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకుని వెళ్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణపై, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులైనటువంటి రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, వ్యవసాయ శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావుల పై అనుచిత వ్యాఖ్యలు, నిరాధార ఆరోపణలుచేస్తున్న బిజెపి, బిఆర్ఎస్ మండల నాయకులకు నియోజకవర్గంలో జరుగుతున్నఅభివృద్ధి కనపడుటలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అమలుపరుస్తున్న ఆరు గ్యారెంటీలను చూసి ఓర్వలేక గత పదిసంవత్సరాల్లో ఇందిరమ్మ ఇండ్లు కానీ, రేషన్ కార్డులు కానీ మంజూరు చేయలేని గత ప్రభుత్వాలు యూరియా సంక్షోభాన్ని తీసుకువచ్చి వ్యవసాయ రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో 8 ఎంపి స్థానాలలో గెలిచినటువంటి బిజెపి నాయకులు రైతులు గోస తీర్చలేక ఇప్పుడేదో రైతులపై సానుభూతి చూపిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చేసిన రుణమాఫీ రైతు భరోసా సంక్షేమ పథకాలు బిజెపి నాయకులకు కనపడట్లేదా అని ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అట్టి విషయాలను గమనించకుండా ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్, బిజెపి వాక్యాలను ఖండిస్తూ మరల ఇంకెప్పుడు ఎమ్మెల్యే జారే ఆదినారాయణను కానీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కించపరిచినట్లుగా ప్రవర్తిస్తే తగు చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మండల నాయకులు, మందలపల్లి గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# మహిళ చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం

**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**

మహిళ చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలౌతున్నాయని ప్రగతిశీల మహిళ సంఘం మండల అధ్యక్షురాలు జి గంగ పేర్కొన్నారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అశ్వారావుపేటలో లక్ష్మి ౖప్రసన్న మృతికి కారణమైన భర్త నరేష్, అత్త, ఆడపడుచును కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా చింతూరు మండలానికి చెందిన ఆదివాసీ బాలికకు మత్తుమందు ఇచ్చి అత్యాచారం చేసిన దుర్మార్గుడిని, గ్రేటర్ కోయిడాలో భార్యను హత్యచేసిన బిపిన్‌ను, మేడిపల్లిలో గర్భిణీని హత్యచేసిన మహేందర్‌రెడ్డిని, మహబూబ్‌నగర్‌లో భార్యను హత్యచేసిన గణేష్‌ను శిక్షి ంచాలన్నారు. ఈ దోషులంతా తప్పించుకొని తిరుగుతున్నారని వీరినికఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. దుర్గ, సరోజిని, గంగ, లక్షి ౖ, పద్మ, సావిత్రి, కెచ్చెల కల్పన తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్‌ఫ్యాక్టరీలో కార్మిక స్థితిగతులపై సిఐటియు సర్వే

**దమ్మపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



మండలంలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో కార్మికుల స్థితిగతులపై సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జునరావు మంగళవారం సర్వేహించారు. అనంతరం పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ చత్తీస్‌గడ్ రాష్ట్రం నుండి వలస కార్మికులను మేస్త్రీ ద్వారా తీసుకువచ్చి అధిక పని గంటలు 12 గంటలు పాటు చేయించి కేవలం రూ.430ల కూలి ఇస్తున్నారని అన్నారు. వీరికి నివాసం ఇరుకైన రేకు డబ్బాలో దుర్భరమైన దయనీయమైన పరిస్థితులలో వలస కార్మికులు బతుకుతున్నారని అన్నారు. వలస కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని, కనీస వేతనాలు సదుపాయాలుకల్పించడం లేదని, వారిని ఫ్యాక్టరీ యాజమాన్యం నిలువు దోపిడీ చేస్తుందని అన్నారు. కార్మికుల సంక్షేమం భద్రత సదుపాయాలు అందేందుకు పర్యవేక్షి ంచాల్సిన కార్మిక శాఖ యాజమాన్యాలకు మేలు చేస్తూ కార్మికుల సమస్యలు విస్మరిస్తుందని తెలిపారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ ప్రభావం వల్ల కార్మిక చట్టాలన్నీ నిర్వీర్యం అయిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా 282 జీవో తీసుకువచ్చి 10గంటల పని విధానం చట్టబద్ధం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కార్మికుల కుటుంబ అవసరాలకు అనుగుణంగా వేతనాలు రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రఘు పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలో మంగళవారం వాసవిక్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో శీమకుర్తి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిఐ నాగరాజు పాల్గొని మట్టి గణపతి విగ్రహాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీఒక్కరూ తప్పకుండా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని, నిమజ్జన సమయాల్లో తగు జాగ్రత్తలు తీసుకొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవిక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

## చిన్నశెట్టి యుగంధర్

**దమ్మపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:**

నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని బిజెపి జిల్లా అధ్యక్షునికి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగందర్ హితవు పలికారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు ౖబెరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గంలోని చంద్రుగొండలో ఎమ్మెల్యే జారెపై చేసిన విమర్శలను ఆయన తీవ్రంగా ఖండిరచారు. మరోసారి అవినీతి అంటూ ఎమ్మెల్యేపై నిందలు వేస్తే సహించేది లేదన్నారు. జిల్లా మంత్రులపై ఎమ్మెల్యేపై మాట్లాడే ముందు తన స్థాయి తెలుసుకొని మాట్లాడాలని హితవుపలికారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసి జిల్లా అధ్యక్ష పదవి ఎక్కిన నువ్వు ఎమ్మెల్యేపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఇందిరమ్మ ఇళ్లలో కేటాయింపులో అవినీతి జరిగిందంటే ఒప్పుకునే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇల్లు అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తీసుకుందని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సారథ్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హత ఉన్న ప్రతి పేదవాడికి దక్కుతుందని అన్నారు. ఇలా బురద జల్లే వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం కరెక్ట్ కాదన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత సృష్టించి ప్రభుత్వాన్ని అభాసపాలు చేయాలని చూసిన మీ ప్రభుత్వాన్ని ముందు నిలదీయండి ఆ తర్వాత మా పార్టీ గురించి మాట్లాడండి అని అన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి

## మున్సిపల్ కమీషనర్ నాగరాజు సూచన

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను మున్సిపాల్టీ నిబంధనలు పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అశ్వారావుపేట మున్సిపాల్టీ కమీషనర్ నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల ఉత్సవ కమిటీ పేరు, ప్రాంతం, ఉత్సవం నిర్వహించు తేదీలు, ఉత్సవ కమిటీ అధ్యక్షుల పేరు, ఫోన్ నెంబర్ తెలుపుతూ ఈ క్రింది నిబంధనలు అనుసరించి తాత్కాలిక అనుమతి మంజూరు పొందాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన ఎడల ఇట్టి అనుమతి రద్దు చేయబడుతుంది అన్నారు. గణేష్ మండపాలలో ప్లాస్టిక్ పూర్తి నిషేధం ఉంటుందని, మట్టి విగ్రహాల ఏర్పాటును ప్రోత్సహించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ సంస్థ నుండి అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, సౌండ్ సిస్టం, మైకుల ను ఏర్పాటు చేసుకోవడానికి పోలీస్ శాఖ వారి అనుమతులు ఉండాలని, డీజే సౌండ్ లకు అనుమతి లేదని, గణేష్ మండపాల వద్ద బూర మైకుల కు అనుమతి లేదని, కేవలం రెండు సౌండ్ బాక్స్ లకు మాత్రమే అనుమతించబడును అన్నారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు సమయంలో రోడ్డు మీద వెళ్ళు అత్యవసర వాహనాలకు తప్పనిసరిగా దారి ఇవ్వాలని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు, ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గణపతి విగ్రహాల పంపిణీ



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. లయన్ కంచర్ల రమేష్ సహకారంతో పంపిణీ చేయగా యువ వికాస్ కార్యక్రమంలో విద్యార్థులను మోటివేషన్ స్పీచ్‌తో వారిని వ్యక్తిగత వికాసం పెంపొందించే విధంగా క్లాస్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ౖలెన్స్ క్లబ్ ౖచెర్ పర్సన్స్ సాతులూరి సత్యనారాయణ, మోటివేషన్ స్పీకర్ ఎన్ ప్రకాష్, గవర్నమెంట్ లెక్చరర్ మణుగూరు పాల్గొన్నారు. అశ్వారావుపేట సిఐ నాగరాజు, ఎస్ఐ యయాతి రాజులు పాల్గొనగా లయన్స్ క్లబ్ అశ్వారావుపేట అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు అడ్వకేట్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మ సేవాసదనంలో లక్కినేని వెంకటరమణ లీలావతి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**దమ్మపేట రూరల్ ఆగస్టు 26 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వినాయక పండుగను పురస్కరించుకొని వినాయకుడు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కామేపల్లిలో ముస్తాబైన గణేష్ మండపాలు

**-నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలు**

**-ఏర్పాట్లను పూర్తిచేసిన ఉత్సవ కమిటీలు,భక్తులు**

**-కామేపల్లి ఎంపీ సెంటర్ లో 38వ,గణేష్ వారికోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం**

**-నిర్వాహక కమిటీ కన్వీనర్ మహంకాళి రామ నరసయ్య**

కామేపల్లి,ఆగస్టు 26 ప్రభాతవార్త:






గణేష్ నవరాత్రి ఉత్స వాలను బుధవారం నుం డి సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వ హించేందుకు మండల కేంద్రమైన కామే పల్లితో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో భక్తులు,గ్రామస్తుల భాగస్వా మ్యంతో ఉత్సవ కమిటీలు అన్ని ఏర్పాట్ల ను మంగళవారమే పూర్తి చేశారు.గణేష్ మండపాలను వినూత్న తరహాలో ఏర్పా టు చేసి ముస్తాబు చేశారు.ప్రభుత్వం మండపాలకు ఉచితంగా విద్యుత్ సర ఫరా ఇవ్వడంతో విద్యుత్ వెలుగుల్లో గణే ష్ మండపాలు విరజిల్లుతున్నాయి.కామే పల్లి ఎంపీ సెంటర్ లో 38 వ,గణేష్ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉత్సవాల నిర్వహించేందుకుగాను వినా యక మండపాన్ని అన్ని రంగాల్లో ముస్తా బు చేయడంతో చూపరులను సైతం ఆకట్టుకుంటుంది.గత ఏడాది కంటే ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లును ఇప్పటికే పూర్తి చేసినట్లు నిర్వాహక కమిటీ కన్వీనర్ మహంకాళి రామ నరసయ్య,ఉత్సవ కమిటీ, కమిటీ సభ్యులు తెలిపారు.భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ ఉత్స వాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## కామేపల్లిలో విరామం లేకుండా కురిసిన వర్షం





**-సాగునీటి వనరులకు జలకళ**

**-సామాన్య ప్రజా జీవనానికి అంతరాయం**

కామేపల్లి,ఆగస్టు 26 ప్రభాత వార్త:

కామేపల్లి మండలంలో మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు విరామం లేకుండా వర్షం కురిసింది.చిరు జల్లులతో ప్రారంభమైన వర్షం క్రమ క్రమం గా భారీ వర్షంగా మారింది.వ ర్షం రాకతో సాగునీటి వనరులు జలకళను సంతరించుకున్నా యి.అధిక వర్షాల వలన పంట లకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతు న్నారు.బుధవారం నుంచి నిర్వహించే గణేష్ నవరాత్రుల ఏర్పాట్ల పనులకు వర్షం వలన అంతరాయం కలగనుంది. సామాన్య ప్రజా జీవనానికి సైతం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో అంతరాయం కలిగింది.పల్లెల్లో రహదారులు బురదమయం అయ్యాయి. తద్వారా పారిశుద్ధం లోపిం చింది.వర్షపు నీరు, మురికి నీరు నిల్వ ఉండడంతో దోమల బెడద నెలకొంది.తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయి. దీంతో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో పారిశుధ్య పను లు,క్లోరినేషన్ కార్యక్రమాలు, దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

ప్రభాతవార్త కొనరావుపేట:



సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలని ఆయన ఉద్యమ వీరుడు అని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస అన్నారు మంగళవారం మండలంలోని జంక్షన్ వద్దమండల గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ముఖ్యఅతిథిగా హాజరై వారి విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగామాట్లాడుతూ బహుజనుల ఆకాంక్షకు అందరినీ కలుపుకొని సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం చేశారువారి చరిత్ర భవిష్యత్ తరాలకు తెలిసేలా అందరూ సామాజికంగా రాజకీయంగా ఎదగాలని ఆలోచనతో విగ్రహం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ హైదరాబాద్ నడి బొడ్డున వారి విగ్రహానికి భూమి పూజ చేశారు..బడుగు బలహీన వర్గాల కోసం ఆయన ఎంతో కృషి చేశారు..అలాంటి మహనీయుల అడుగుజాడల్లో నేడు ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుంది..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉంది..బీసీ రిజర్వేషన్లు అమలు అయితే బీసీలకు ఉద్యోగ విద్య రాజకీయ ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వతహాగా బీసీ కాకుండా బీసీల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారు..రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళల ముందుకు పోతుంది. అన్నారు

## రైతులకు యూరియా సరఫరా చేయాలంటూ బిఆర్ఎస్ నేతల రాస్తారోకో

ధర్మపురి, ప్రభాతవార్త:



యూరియా కొరత లేకుండా రైతులకు తమ వ్యవసాయ సాగుకు సరిపడా సరఫరా చేయాలంటూ స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు మంగళ వారం డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సదరు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారుల నిరక్ష్యం, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని విమర్శించారు. యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో నిలబడి నిరీక్షించాల్సిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రాస్తారోకో నిర్వహిం చడంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. స్థానిక పోలీ సులు సంఘటన స్థలం వద్దకు చేరుకొని బి ఆర్ ఎస్ నాయకులను సము దాయించి రాస్తారోకోను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, రాజేష్, భీమన్న, శేఖర్, వేణుగోపాల్, శ్యాం, మహేష్, యూనిస్, శేఖర్, నర్సయ్య, ఎల్లా గౌడ్, ఆసిఫ్ పాల్గొన్నారు.




## పంచాయితీ రికార్డులను పరిశీలించిన ఎంపీఓ

**-విధుల నిర్వహణలో నిరక్ష్యం వహించవద్దు**

**-పారిశుధ్యం పై దృష్టి సారించాలి: ఎంపిఓ**

కారేపల్లి ఆగస్టు 26 ప్రభాతవార్త:

గ్రామ పంచాయితీలలో నిర్వహిస్తున్న పనుల విషయమై ఎప్పటికప్పుడు పూర్తి సమాచారం పొందుపరచాలని మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం ర బాజు మల్లయ్య గూడెం గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు అదేవిధంగా గ్రామంలో నిర్వహిస్తున్న డ్రై డే ను పరిశీలించి పలు సూచనలు చేశారుఖి .ఇళ్లలో మురికి నీరు నిలవ ఉండకుండా చూడాలని దోమల నివారణకు ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లడంతోపాటు మురికి నీరు ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయాలని ఆదేశించారుఖి ప్రధానంగా రహదారులపై వరద నీరు నిలబడకుండా ప్రక్కనే చిన్న కాలువల ద్వారా నేను బయటకు పంపాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిరక్షి ంచాల్సిన బాధ్యత కార్యదర్శులదేనన్నారుఖి అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు!. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సమన్వయ లోపంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

బీర్‌పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం మాజీ మంత్రి జీవన్ రెడ్డి పర్యటించి పలువురు కార్యకర్తలు మండల కేంద్రంలో మంచినీటి సమస్య ఉంది అని స్థానిక ప్రజలు మాజీ మంత్రి జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆ ప్రాంతాన్ని కార్యకర్తలతో కలిసి పరిశీలించారుగత కొద్ది రోజులుగా ఆ ప్రాం తంలో సరిగా నీరు రావటం లేదని స్థానికులు తెలపడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు.అధికారులు వెంటనే ప్రాంతానికి చేరుకొని జీవన్ రెడ్డి తో పాటు ఆ ప్రాంతాన్ని పర్యటించారువెంటనే పాడైపోయిన మోటార్ రీప్లేస్ చేస్తామని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు.జీవన్‌రెడ్డి అధికారులను రేపు వినాయక చవితి ఉంది నీరు రాకపోతే ఎలా అని అధికారులను ప్రశ్నించడంతో వెంటనే అధికారులు ట్యాంకర్ తో నీరు అందిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గుడిసె జితేందర్ యాదవ్, రమేష్, లక్ష్మణ రావు, కాంగ్రెస్ పార్టీ స్థానికపూర్ మండల అధ్యక్షులు ,మండల ఉపాధ్యక్షుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంగధర్, యువజన నాయకులు మల్లారెడ్డి, చెట్ల శేఖర్ , బర్ల లక్ష్మీనారాయణ మరియు యువజన నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్‌లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

అగ్రహారం అంజన్న ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు రానున్న అక్టోబర్ లోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారంలోని హనుమాన్ ఆలయం వద్ద రూ.31 లక్షలతో ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ ఇటీవల మొదలు పెట్టగా, కలెక్టర్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణాల విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ పంచాయతీ రాజ్ శాఖ డీఈ విష్ణువర్ధన్, అగ్రహారం అంజన్న ఆలయ ఈఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మట్టి విగ్రహాన్ని పూజించండి...

## - పర్యావరణాన్ని పరిరక్షించండి..

## - ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ

*సత్తుపల్లి ఆగస్టు 26 ప్రభాతవార్త :*

మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్నిపరిరక్షించాలని కిరాణా మర్చంట్ కళ్యాణ్ మండపం అధ్యక్షుడు గుడిమెట్ల గాంధీ పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిరాణా మర్చంట్స్ కళ్యాణమండపం అధ్యక్షులు గుడిమెట్ల గాంధీ విచ్చేసి భక్తులకు గణపతి మట్టి విగ్రహాలని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత 15 సంవత్సరాలుగా వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాలు పంపిణీ చేయడమే కాకుండా




ఉత్సవాలలో మట్టి విగ్రహానికి పూజలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గుండు ఉమామహేశ్వరరావు నీలాద్రి ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ గంగిశెట్టి జగదీష్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షులు షరాబు శివనాథ ప్రభు రతికంటి సత్యబాబు, ప్రసాద్, రామకృష్ణ, సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే...

*సత్తుపల్లి ఆగస్టు 26 ప్రభాతవార్త :*

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా సత్తుపల్లిలోని మాధురి మెడికల్ అండ్ జ్యూస్ సెంటర్ మాధురి మధు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి ఉచిత విగ్రహాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై మంగళవారం పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలు పూజించడం వల్ల వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చు అని భక్తులకు ఆయన పిలుపునిచ్చారు. తాను ఎనిమిదేళ్లగా సత్తుపల్లిలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నాని ఈ సందర్భంగా మాధురి మధు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరుఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరి



కృష్ణారెడ్డి, మోరంపూడి ప్రభాకర్, చాంద్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, మీదే శ్రీను, వేదుల నాగు, తదితరులున్నారు.

# సత్తుపల్లిలో ఘనంగ మదర్ థేరిసా జయంతి వేడుకలు..

*సత్తుపల్లి ఆగస్టు 26 ప్రభాతవార్త :*

ప్రముఖ సంఘసంస్కర్త అనాథలకు ప్రేమను పంచిపెట్టిన మదర్ తెరిసా జన్మదిన వేడుకలను సత్తుపల్లిలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా ప్రధాన రహదారి పక్కనే ఉన్న మదర్ థేరిసా విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘన నివాళులర్పి పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,



దొడ్డా శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, ఐ శ్రీను, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుమారి, పలువురు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పెనుబల్లి మండల నూతన కమిటీ ఎన్నిక

*పెనుబల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త:*

భారత విద్యార్థి సమైక్య (ఎస్ఎఫ్ఐ) సత్తుపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పెనుబల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మంగళవారం ఎస్ఎఫ్ఐ పెనుబల్లి మండల కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ మాట్లాడుతూ అనేక దశబ్దాలుగా విద్యార్థుల కోసం పోరాటం చేసేది ఎస్ఎఫ్ఐ ఏ నని,



పెనుబల్లి మండల కేంద్రంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమలు, పోరాటాలు చేశామని విద్యార్థులకు గుర్తు చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల నూతన అధ్యక్ష, కార్యదర్సులుగా తెల్లూరి సందీప్, భూక్యా బాలాజీ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు, జిల్లా కమిటీ సభ్యులు వెంకట లక్ష్మి, మల్లూరి సత్య, నియోజకవర్గ నాయకులు పర్వీన్, ప్రవీణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహ ప్రతిమలను పంపిణీ చేసిన పసుమర్తి

*కల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త*

వినాయక చవితి సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో మంగళవారం కల్లూరు మునిసిపాలిటీలో మట్టి వినాయక విగ్రహ ప్రతిమలను భక్తులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి, శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగా, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆళ్ళకుంట నరసింహారావు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, నోటి కృష్ణారెడ్డి, కుంచాల గురవయ్య, కుసునూరు బాల నాగేశ్వరరావు, ఎనుముల రాము యాదవ్, కనకపుడి జయరాజు, కుంచాల వీరయ్య, ఉబ్బన రాంబాబు, షేక్ ఈసూబ్, పొన్నూరు వెంకటేశ్వరరావు, గుండ్ల రవీంద్ర, పోట్రు రామారావు, బొల్లం ఉపేందర్ గౌడ్, గుమ్మడిదల ప్రవీణ్, కొత్తపల్లి వీరేంద్ర, తమ్మిశెట్టి దుర్గారావు, ఇందూరి నరసింహారావు తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మట్టి గణపతులను వాడుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం...

*కల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త*

మట్టి గణపతులను వాడుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం... అంటూ తెలంగాణ గ్రామర్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శన చేశారు. మంగళవారం కల్లూరు పట్టణ సెంటర్లో తెలంగాణ గ్రామర్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో మట్టి గణపతులను వాడుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ తలపెట్టిన ర్యాలీని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






# అమ్మ మదర్ థెరిసా జీవితం ఆదర్శవంతమైంది

## - సిపిఐ మహిళా సమైక్య డివిజన్ కన్వీనర్ షేక్.రంజాన్

*వేంసూర్, ఆగస్టు 26, ప్రభాతవార్త:*



ప్రపంచానికే అమ్మగా అనాధలకు అభాగ్యులకు అనేక సేవలందించి తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన మహానుభావురాలు మదర్ తెరిసా అని, ఆమె జీవితాన్ని నేటి సమాజం ఆచరించాల్సిన అవసరం ఉందని సిపిఐ మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్కే. రంజాన్ బి అన్నారు. వేంసూర్ లో మదర్ తెరిసా 115వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడో పరాయి దేశంలో పుట్టి భారత దేశ పౌరసత్వం పొంది, భారతదేశంలో అనాధలకు, రోగులకు అసమానమైన సేవలు అందించి తమ జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేసిన మదర్ తెరిసా జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని అవకాశమున్న దాంట్లో సేవా గుణాన్ని అలవరుచుకోవాలని అన్నారు. రాబోయే కాలంలో వేంసూర్ లో మదర్ తెరిసా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకురాలు ఎస్కే. సైదాబీ, సలీమా, ఆదంబి, అమీన్, కరిష్మా, మునిషా, సైదమ్మ, ఆయేషా, సమీర పాల్గొన్నారు.

# పూజలందుకోవడానికి తరలిన వినాయకుని విగ్రహాలు

*కల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న వినాయక ఉత్సవ కమిటీల వారు ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహాలను వాహనాలలో తరలించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో తడవకుండా మండపాలను ప్రత్యేక పూజలను జరుపుకునేందుకు ఆకర్షణగా విద్యుత్ దీపాలతో అలంకరించి ఏర్పాటు చేసుకున్నారు. వినాయక ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా గొప్పగా జరుపుకునేందుకు భక్తులు విరాళాలతో ఏర్పాటు చేసుకున్నారు. ఇదే అదునుగా ఒక్కో విగ్రహం 15వేల నుంచి 50 వేల వరకు ధర పలికింది తయారీదారులు ధర పెంచేశారు. ఇతర మండలాల నుంచి వచ్చి ఎంతకైనా కొనుగోలు చేసుకుని తీసుకొనివెళ్లారు అదేవిధంగా కల్లూరు లోని వినాయకుని పూజలకు ఉపయోగపడే పత్రాలు కు కూడా వంద నుంచి రూ. 200 వరకు ధరలు పెంచి సొమ్ము చేసుకున్నారు. ప్రధానంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా వ్యాపారాలు కొనసాగాయి. భక్తులు అమ్మకాల వద్ద కిక్కిరిసి కొనుగోలు చేసుకుని వెళ్లారు ప్రధానంగా చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, కల్లూరు, బత్తులపల్లి, పేరువంచ ముచ్చవరం, మండల పరిధిలోని పలు గ్రామాలలో వీధివీధిన ప్రధాన వీధులలో కూడలి ప్రాంతాలలో మండపాలలో స్థాపించి పూజలకు సిద్ధమయ్యారు.



# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**-ఉద్యమకారుల హక్కుల సాధన కోసం మరో ఉద్యమం తప్పదు**

**-తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి వెల్లడి**

నేలకొండపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి డిమాండ్ చేసారు. మంగళవారం కొత్తకొత్తూరు గ్రామం నందు స్థానిక విలేకరులతో ప్రఫుల్ రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరవీరులైయ్యారని అన్నారు. తెలంగాణ అమరవీరుల జ్ఞాపకంగా 100 ఎకరాలలో స్మృతి వనం ను ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన అన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు ఇంటిని మంజూరు చేయాలని ఆయన అన్నారు. ఉద్యమకారులకు పెన్షన్, ఆరోగ్య కార్డులు, బస్ పాసులు అందించాలని ఆయన డిమాండ్ చేసారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు గానే హామీలు అమలు చేయాలని ఆయన కోరారు. ఏఐసీసీ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే లను సీఎం, మంత్రులు కలిసి తమ న్యాయమైన డిమాండ్ల ను అసెంబ్లీలో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేసారు. ఉద్యమకారుల



హక్కుల సాధన కోసం మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. దశల వారీ పోరాటాలు చేసేందుకు జేఏసీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలో కమిటిలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులాజారెడ్డి, ఉపాధ్యక్షుడు బీ. మోహన్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు, నాయకులు తీగ రాములు, జగన్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా 300 మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ

నేలకొండపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:



వినాయక చవితి పర్వదినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి లోని పి.ఎస్.ఆర్ సెంటర్ నందు భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా 300 మట్టి విగ్రహాలను ఆ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకట రామారావు పంపిణీ చేసారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. మట్టి గణపతిని పూజించండి, పర్యావరణాన్ని పరిరక్షి ంచండి అని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సర్వీస్ సొసైటీ కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండ రవీంద్రబాబు, సభ్యులు కనపర్తి కోటేశ్వరరావు, బండారుపల్లి నాగేశ్వరావు, గెల్లా జగన్మోహన్రావు, దేవరశెట్టి లక్ష్మణరావు,వల్లంచెట్ల భాస్కర్ రావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, యలమద్ది లెనిన్, పొన్నగాని శ్రీనివాసరావు, చిట్ల భాస్కరరెడ్డి, పచ్చ తిరుపతయ్య, మందడపు వెంకటేశ్వర్లు, షేక్ ఖాసింసాహెబ్ , వాసం లక్ష్మయ్య, గంజికుంట్ల వెంకన్న, కట్టెకోల చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ ఇసుక రీచ్ రద్దుకై గ్రామస్తుల నిరసన

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామ పెద్ద వాగులో ప్రభుత్వం గుర్తించిన ఇసుక రీచ్ రద్దు చేసి,భూగర్భజలాలు రక్షి ంచాలని మంగళవారం గ్రామస్తులు పెద్దఎత్తున గ్రామంలో ఇసుక రీచ్ కు వెళ్లే రహదారిపై సుమారు నాలుగు గంటలపాటు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే..ఆత్మకూర్ పెద్దవాగు లో ఇసుక రీచ్ నుండి గత కొన్ని రోజులుగా కథలాపూర్ మండలంలో నిర్మాణంలో ఉన్న సూరమ్మ ప్రాజెక్టు కోసం ప్రభుత్వ అనుమతితో ఇసుకను జేసీబీ ల సహాయంతో టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు.దీనికి గాను పెద్దవాగులో రీచ్ ఉన్న ప్రాంతానికి టిప్పర్లు వెళ్లే విధంగా వాగులో భారీ పైపులు వేసి రహదారి సైతం ఏర్పాటు చేసుకున్నారు.ఈసందర్భంగా పలువురు గ్రామస్తులు,మహిళలు మాట్లా డుతూ.. మాగ్రామంలో వేసవి రాకముందే గత 2009 వ సంవత్సరం డిసెంబర్ నెల నుండి త్రాగు నీటి కష్టాల వలన ట్యాంకర్ ద్వారా డ్రమ్ములు ఇంటి ముందు పెట్టి నీటి సరఫరా చేసుకున్నామని,మా త్రాగు నీటి కష్టాలు తీవ్ర స్థాయిలో ఉండడమే కాకుండా వాగు పరివాహకం ప్రాంతం మొత్తం సాగు నీటి ఇబ్బందుల వలన రైతులు చాల నష్టపోతున్నారని తెలిపారు. వాగులో వాటర్ ఉంటేనే మా గ్రామం అన్ని విధాల త్రాగు,సాగు నీరుకు ఇబ్బంది లేకుండా ఉంటుందని పేర్కొన్నారు.కానీ ప్రస్తుతం అసలే నీటి కష్టాలు ఉన్న ప్రాంతానికి ప్రభుత్వం నుండి ఇసుక రీచ్ ఏర్పాటు చేయడం వలన మా గ్రామములో ప్రజలు తీవ్ర ఆందోళనలతో ఉన్నారని,గత సంవత్సరం కాలం నుండి గ్రామ ప్రజలు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఇసుక రీచ్ ను రద్దు పరచాలని రెవిన్యూ డివిజినల్ అధికారి,తహసీల్దార్ లకు వినతిపత్రం సైతం ఇవ్వడం

## బీమా చెక్కు అందజేత

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పొదుపు ఖాతా కలిగిన ఖాతాదారుడు పొడేటి సుదర్శన్ మరణించగా నామిని భార్య పొడేటి అనూష కు రెండు లక్షల రూపాయల పరిహారం చెక్కును మంగళవారం ఇబ్రహీంపట్నం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ మేనేజర్ గోపికృష్ణ అందజేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 9 మంది మరణించగా వారి కుటుంబ సభ్యులైన నామినీలకు ప్రధానమంత్రి జనయోజన బీమా పథకం కింద ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల విలువ గల చెక్కులను అందజేశామని, బ్యాంకు ఖాతాదారులందరూ విధిగా ప్రధానమంత్రి జనయోజన బీమా పథకంలో చేరాలని ఖాతాదారులందరిని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం శంకర్, సిసి సురేఖ, వివో ఏలు మహాదేవ్, త్రివేణి, మాధవి, బ్యాంకు సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా ఇమ్రాన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మహ్మద్ ఇమ్రాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న ద్యావర సంజీవ రాజు అధ్యక్ష పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఇమ్రాన్ ను జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అదేవిధంగా ద్యావర సంజీవరాజున రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్నారు. వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడుగా కోటగిరి దశరథంసాంస్కృతిక కార్యదర్శిగా గుండేటి రాజుఅక్కినపెల్లి వేణుగోపాల్ ఇ సి మెంబెర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్‌ను పరామర్శించిన మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి భర్త అడువాల లక్ష్మణ్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా జగిత్యాల పట్టణంలోని మహావీర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ లు ఉన్నారు. కాంగ్రెస్ నాయ కులు గిరి నాగభూషణం నిశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలి

చందుర్తి,ఆగస్టు 26: ప్రభాతవార్త:



ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి సూచించారు. మంగళవారం చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పి శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతియుతమైన వాతావరణంలో జరుపుకునేలా భద్రతను కట్టుదిటం చేయాలని సిబ్బందిని సూచించారు.గ్రామ పోలీస్ అధికారులు గ్రామాల్లో వినాయక మండపాలను తరచు సందర్శిస్తూ పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు.నిర్వాహకులు పోలీస్ శాఖ అధికారులకు సహకరించి ప్రశాంతమైన వాతావరణంలో పండుగను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై రమేష్ పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి

**-నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పొగర్తి సుధాకర్ డిమాండ్**

నేలకొండపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:



చెరువుమాదారం గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పొగర్తి సుధాకర్ డిమాండ్ చేసారు. మంగళవారం నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ కమిటీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ చెరువుమాదారం గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల బిజేపి అధ్యక్షుడు పొగర్తి సుధాకర్ మాట్లాడుతూ చెరువుమాదారం గ్రామంలో మురికి కాలువలలో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆయన చెప్పారు. దీని వలన గ్రామంలో వైరల్ ఫీవర్ ఇతరత్రా అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో చెరువుమాదారం ఏరియా బిజేపి ఇంచార్జ్ గెల్లా నాగసాయి, మండల బిజేపి ప్రధాన కార్యదర్శులుమల్లెపోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు కొండ హర్షవర్ధన్, నాయకులు అల్లి భూలక్షి ్మ, పురాణం దివాకర్, కళ్యాణ నాగేశ్వరరావు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కంటు లక్షీ ్మనారాయణ, అజయ్ తండ బూత్ అధ్యక్షుడు బానోతు శ్రీను, చెరువుమాదారం బూత్ అధ్యక్షుడు గెల్లా మధు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకునిపూజించండి.. పర్యావరణాన్ని కాపాడండి

**-గుంటుక సదాశివ్**



మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

మట్టి వినాయకులను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ పట్టణంలోని 20వ వార్డులో మంగళవారం గుంటుక సదాశివ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులకు 500 ల మట్టి వినాయకుల ప్రతిమలను ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలుస్తూ వినాయకుల ప్రతిమలను బహుమతిగా అందజేశారు ప్రతిమ తో పాటు వినాయక హారతి పత్రాన్ని కూడా అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రసాయనాలతో కూడిన వినాయకులను వల్ల స్వచ్ఛమైన గాలి, నీరు కూడా కలిసితమై మానవులకు వన్య వన్యప్రాణులకు హాని కలిగిస్తున్నాయని తెలుపుతూ ప్రతి ఇంట్లో మట్టి వినాయకుని పూజించి వినాయకుని ఆశీస్సులు పొందాలని వార్డు సభ్యులను, పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గుంటుక గౌతమ్, భోగ దత్తు, గుంటుక హనుమాన్లు ,భూలక్షి ్మ,సంధ్య, విజయలక్షి ్మ, రాణి, సుజాత, ఇంద్రలో ఉమేష్, రమేష్, నాగరాజు, ప్రభాకర్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇండోర్ నగరంలో శానిటేషన్ బాగుంది

## మంత్రి ఆదేశాలతో ఖమ్మం నగరంలో అమలుకు ప్రణాళిక

## విలేకరుల సమావేశంలో మేయర్ నీరజ




ఖమ్మం కార్పోరేషన్ ఆగస్టు 26 ప్రభాత వార్త

ఖమ్మం నియోజకవర్గ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అమలు చేస్తున్న ఆధునిక మునిసిపల్ సేవలపై అధ్యయనం కోసం మేయర్ నీరజ డిప్యూటీ మేయర్ ఫాతిమా, కార్పొరేటర్లు ,మున్సిపల్ అధికారులు ఇండోర్ నగరాన్ని సందర్శించారు. ఈ నేపథ్యంలో నగరంలో పరిశీలించిన విషయాలపై మేయర్ నీరజ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు వినూత్న కార్యక్రమాలు, సాంకేతిక పద్ధతులు, శుభ్రతపారిశుధ్య మోడళ్లను విలేకరులకు వివరించారు. ఇండోర్ నగరంలో 35 లక్షల జనాభా 84 డివిజన్లు 22 జోన్ల లతో విస్తరించి ఉందని మేయర్ తెలిపారు .డోర్‌టుడోర్ కలెక్షన్, వెస్ట్ సెగ్రిగేషన్, డంపింగ్ యార్డుల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన పొందినట్లు తెలిపారు.ఆధునిక వాహనాలు, సి.ఎన్.జి. ఆధారిత వాహనాల వినియోగం, డిజిటల్ మానిటరింగ్ సిస్టమ్ అమలుపై సమీక్షి ంచారు.ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్, వేర్వేరు జోన్లలో శుభ్రత పర్యవేక్షణ, స్మార్ట్ టెక్నాలజీ వినియోగం వంటి అంశాలపై విస్తృత సమాచారం సేకరించారు.ఇండోర్ స్మార్ట్ సిటీ మోడల్‌లో భాగంగా 22 జోన్లలో అమలు చేస్తున్న సిస్టమ్‌లు, సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూమ్, డాష్‌బోర్డ్ ఆధారిత మానిటరింగ్ వ్యవస్థ బాగుందన్నారు.మంత్రి ఆదేశాలకు ఖమ్మం నగరంలో అమలుకు ప్రణాళిక "ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అమలు చేస్తున్న ఆధునిక వ్యర్థ నిర్వహణ విధానాలు ఖమ్మంలో కూడా అమలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. డోర్‌టుడోర్ కలెక్షన్‌లో శాతం పెంపు, ఆధునిక సాంకేతికత వినియోగం, ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ వంటి పలు అంశాలను ఖమ్మం నగరంలో కూడా త్వరలో ప్రారంభించడం జరుగుతుంది ఇందుకు నగర ప్రజలుసహకరించాలన్నారుడిప్యూటీ మేయర్ ఫాతిమా మాట్లాడుతూ.. "ఈ విజిట్ ద్వారా పొందిన అవగాహన ఆధారంగా ఖమ్మం నగర శుభ్రత మరియు పారిశుధ్య ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటాం. సిబ్బందికి ప్రత్యేక శిక్షణలు, ఆధునిక పరికరాలు, మరియు మానిటరింగ్ సిస్టమ్‌లు ప్రవేశపెడతాం" అని పేర్కొన్నారు.ఈ సందర్శనలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలోని అధికారులు కూడా పాల్గొని, వివిధ విభాగాధిపతులతో చర్చలు జరిపారు. ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తమ అనుభవాలను పంచుకుని, అమలు చేసిన ఉత్తమ పద్ధతులపై సూచనలు ఇచ్చారు.ఈ అధ్యయన పర్యటన ద్వారా ఖమ్మం నగరంలో పారిశుధ్య సేవలను మరింత అభివృద్ధి చేసేందుకు కాంక్షి త చర్యలు తీసుకోవాలని గౌరవ మేయర్, డిప్యూటీ మేయర్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మేయర్ తో పాటు 49 వ డివిజన్ కార్పొరేటర్ దుద్దు కూరి వెంకటేశ్వర్లు, రెండవ డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, మున్సిపల్ రెవెన్యూ అధికారి యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

## - శేఖరంబంజర యూహెచ్‌సీని సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

పాల్వంచ టౌన్, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

వివిధ సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వైద్యులను ఆదేశించారు. మంగళవారం పాల్వంచ మండలం శేఖరం బంజర గ్రామంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను పర్యవేక్షించి, రోగుల రికార్డులు, రిజిస్టర్లు, ఔషధ నిల్వలు, వ్యాక్సిన్ భద్రత, ల్యాబ్ సదుపాయాలను నిశితంగా పరిశీలించారు.తనిఖీ సందర్భంగా వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సమయానికి మంచి వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించి, విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. వ్యాక్సిన్ నిల్వ ఫ్రీజర్‌ను స్వయంగా పరిశీలించి కోల్డ్‌చెయిన్ సక్రమంగా నిర్వహించబడుతోందో లేదో తనిఖీ చేశారు. టీకా భద్రత విషయంలో ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా భవనంలోని పైకప్పు స్లాబ్ లీకేజీ సమస్యను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు తక్షణ మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలను కల్పించాలన్నారు.జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు నమ్మకమైన వైద్యసేవల కేంద్రంగా మారాలని, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ప్రభుత్వ వైద్యసేవలను మరింత విశ్వాసంతో వినియోగించుకోవాలని ఆయన కోరారు.అదేవిధంగా, జిల్లాలో ఆరోగ్య సేవల మెరుగుదలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలోనూ ప్రాథమిక వైద్య సదుపాయాలు మెరుగుపరిచి, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలన్నారు.ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట డాక్టర్ కృష్ణకుమారి, పి హెచ్ ఓ శ్రీనివాస్, ఎల్ టి శృతి, స్టాఫ్ నర్స్ రాములమ్మ, ఫార్మాసిస్ట్ లలిత, మెడికల్ అసిస్టెంట్ సుధాకర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలు

## - పంపిణీ చేసిన డీఎస్పీ సతీష్‌కుమార్

పాల్వంచ టౌన్, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

గాంధీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మట్టి వినాయక విగ్రహాలు, వ్రతకల్పము పుస్తకములు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ సతీష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గాంధీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఇంత చక్కటి కార్యక్రమం చేయడం, నేను ప్రారంభించడం చాలా ఆన ందంగా ఉందని, ఎందుకంటే యూత్ వినాయక మట్టి ప్రతిమలు, వినాయక వ్రతకల్పము పుస్తకములు పంపిణీ చేయడం జరుగుతుంది రోజుల్లో అందరూ ప్లాష్ ఆఫ్ పారిస్ గణేశుని తీసుకొని నిమజ్జనం చేస్తున్నారు. దానివల్ల నీరు కలుషితమై ఎక్కువగా అనారోగ్యం క్యాన్సర్ వంటి జబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఇంతటి చక్కటి కార్యక్రమం నిర్వహించినందుకు యూత్ పిల్లలకు శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజులు జరిగే నవరా త్రులను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతా వరణంలో నిర్వహించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో గాంధీ ఫౌండేషన్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ శ్రీనివాసరావు శ్రావణ్ కిరణ్ సంగ్లోత్ రంజిత్ నవీన్ మీరావలి ప్రమోద్ ప్రవీణ్ ఉదయ్ కృష్ణ సదానందం తదితరులు పాల్గొన్నారు

# నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన 8 మంది దళ సభ్యులు లొంగుబాటు

## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



కొత్తగూడెం క్రైం, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

జిల్లా పోలీసులు, 81, 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ పజ్రల అభివద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా ఒంగిపోయిన సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్‌శాఖ కల్పిస్తునర్న సదుపాయాల గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలో పనిచేస్తున్న 8 మంది నిషేదిత మావోయిస్టు పార్టీ సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ... జిల్లా పోలీసులు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యకమ్రం ద్వారా ఈ సంవత్సరం జనవరి నుంచి ఇప్పటి వరకు 314 మంది మావోయిస్టు దళ సభ్యులు వివిధ హోదాల్లో డీవీసీఎంలు 4, ఏసీఎంలు 21 మంది, పీఎంలు 40 మంది, మిలీషియా సభ్యులు 116 మంది, పీఆర్‌సీ మెంబర్లు 35 మంది, డీఏకేఎంఎస్, కేఏఎంఎస్‌లు 47 మంది, సీఎన్‌ఎం మెంబర్లు 30 మంది, జీఆర్‌డీ మెంబర్లు 21 మంది జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందడం జరిగిందని అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్లు, వైద్యశాలలు, పాఠశాలలు, తాగునీటి, విద్యుత్ సౌకర్యాలు లాంటి చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, ప్రతీ మారుమూల గిరిజన ప్రాంతానికి నాణ్యమైన విద్య, వైద్య సౌకర్యాలు కల్పించడానికి పోలీస్‌శాఖ కృషి చేస్తుందని అన్నారు. భద్రాద్రి జిల్లా నుంచి ప్రస్తుతం 5 మంది సభ్యులు మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం నుంచి 81 మంది ఉన్నారని, తెలంగాణ పోలీస్‌శాఖ, భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల తరపున మావోయిస్టు పార్టీలో సభ్యులుగా పనిచేస్తున్న వారు, మావోయిస్టు పార్టీని వీడి ఇకపై వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన 8 మంది సభ్యులకు తక్షణ సహాయం కింద ప్రతీ ఒక్కరికీ రూ.25 వేల చొప్పున మొత్తం రూ.2,00,000 నగదును అందించారు. తదుపరి వారి ర్యాంకుల వారీగా మిగతా నగదును ఆధార్ కార్డులు, బ్యాంకు అకౌంట్స్ వచ్చిన తర్వాత వారి బ్యాంకు ఖాతాల్లో మిగతా మొత్తం ను చెక్కుల రూపంలో జమ చేయబడుతుందని అన్నారు. లొంగిపోయిన వారిలో చత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజీపూర్ జిల్లాకు చెందిన వెట్టి సోందా, ముచాకి లక్మీ, ఓఎం లక్ష్మణ్, పోడియం కోసా, మెడం ఒకోసా, మడవి నందు, ఓరం సోముడు, మడవి ఊరా ఉన్నారు.

# మట్టి వినాయకులను తయారు చేద్దాం..

# పర్యావరణాన్ని రక్షిద్దాం

## న్యూఇరా జాన్సన్ కిడ్స్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు



ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త



మట్టి వినాయకులను తయారు చేసి, పర్యావరణాన్ని రక్షించాలని న్యూఇరా జాన్సన్ కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ సూచించారు. మంగళవారం స్థానిక జాన్సన్ కిడ్స్ పాఠశాలలో ముందస్తుగా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యార్థులు మట్టి వినాయకులను తయారుచేసి, ప్రకృతికి ఏ విధమైన హానీ కలగకుండా పర్యావరణాన్ని రక్షించాలన్నారు. అనంతరం మట్టి గణపతి ప్రతిమలను విద్యార్థులకు అందజేశారు. కాగా ఈ సందర్భంగా విద్యార్థులు ధరించిన సాంప్రదాయ దుస్తులు చూపరులను ఆకటుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

తల్లాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో ఎరువుల దుకాణాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య ఏఓ. ఎండి. తాజుద్దీన్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ ముందుగా దుకాణంలో నిల్వ ఉన్న ఎరువులు, స్టాక్ రిజిస్టర్లను, బిల్ బుక్‌ను పరిశీలించారు. ఎరువులు ఎంఆర్‌పి ధరలకే విక్రయాలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్ పాశంగులపాటి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



## తల్లాడలో ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు

తల్లాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త

గొప్ప మానవతావాది, ఆదర్శమూర్తి మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను మంగళవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. జర్నలిస్ట్ నారపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు సీనియర్ జర్నలిస్టు ఎండి. బహదూర్ హాజరై మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది అభాగ్యులకు చేరదీసి వారిని ఆదుకున్న ఘనత మదర్‌థెరిస్సాకే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దేవబత్తిని సీతారాములు, గొర్ల బాబురావు, కాంపాటి రవి, నాయకులు భూక్య అంజి, రావుల గోపయ్య గౌడ్, సీఆర్‌పి సత్తెనపల్లి శివ, రాచబంటి పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## కేతినేని హరీష్ పరామర్శలు

తల్లాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని రంగం బంజర గ్రామంలో సగుర్తి రామారావు సతీమణి అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం ఆ కుటుంబాన్ని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ పరామర్శించారు. అలాగే తల్లాడ మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటి కుమారుడు రాకేష్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దూపాటి భద్రరాజు, కొమ్మూరి అప్పారావు, రామారావు, యల్లంకి పుల్లారావు, టి. పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## కోర్టులో మట్టి గణపతుల పంపిణీ

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

జిల్లా కోర్టు ఆవరణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయశాఖ అధ్యక్షులు మట్టి గణపతులను పంపిణీ చేశారు. కొత్తగూడెం రెండవదనవు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి. రవి కుమార్ కు , కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు కు, కోర్టు సిబ్బందికి గణపతి విగ్రహమును న్యాయశాఖ అధ్యక్షుడు రామి శెట్టి రమేష్ అదించారు. ఈ కార్యక్రమంలో లగడపాటి సురేష్ ఈ కోర్టు సిస్టం ఆఫీసర్ నరేష్ లు పాల్గొన్నారు.




## ప్రభుత్వ వైద్యుల తీరుపై ఎమ్మెల్యే గరంగరం...

**- ఆస్పత్రి నిర్వహణ, సిబ్బంది పనితీరుపై కూనంనేని అసంతృప్తి**

కొత్తగూడెం, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

కొత్తగూడెం ప్రభుత్వాస్పత్రి వైద్యులపై ఎంఎల్ కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆస్పత్రి ప్రాంగణానికి ఆకస్మికంగా చేరుకున్న ఆయన ఆస్పత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి ఆస్పత్రి నిర్వాహణలోపంపై మండిపడ్డారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని పలు మార్లు హెచ్చరించానని, పరిసరాల పరిశుభ్రత కోసం ప్రత్యేక ఏర్పాటు చేసినప్పటికీ ఇలాంటి పద్ధతుల్లో ఉండటం సరైంది కాదని అసహనం వ్యక్తం చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, పద్ధతి మార్చుకోవాలంటూ హెచ్చరించారు. సిబ్బంది పనితీరు, పద్ధతుల వలన చెడ్డపేరు వస్తుందని, ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. చిన్న చిన్న కేసులను కూడా ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు అందుతున్నాయని, జిల్లా ఆస్పత్రికి వచ్చే రోగులను వేరే ప్రదేశాలకు రిఫర్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఇక్కడి సిబ్బంది రోగులకు వైద్యం అందించాలికదా, వైద్య సిబ్బంది, మందులు, వైద్యపరికరాల కొరత లేనప్పుడు ఎందుకు రిఫర్ చేస్తున్నారని నిలదీశారు. వైద్యవృత్తికి కట్టుబడి సేవాదృక్పదంతో పనిచేయాలని , మొక్కుబడి ఉద్యోగాలు చేస్తామంటే చర్యలు తప్పవన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకొని పనిచేయాని, ఉద్యోగుల పనితీరు, ఆస్పత్రి నిర్వాహణలో లోపాలు పునరావృతమైతే చర్యలకు సిఫారసు చేస్తానన్నారు. ఎమ్మెల్యే కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ఎస్ కె ఫహీమ్, గెద్దాడు నగేష్, కేశవరావు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, దుర్గ, సతీష్ బాబు, నర్సింహా, అజీజ్, నీడల సుధాకర్ పాల్గొన్నారు.



## త్రివేణిలో ముందస్తు వినాయక చవితి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

మండలంలోని త్రివేణి పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. గణనాథుడి పూజలో భాగంగా గ్రీన్ గణేషా నినాదంతో ప్రకృతి పరిరక్షణే పరమార్థంగా విద్యార్థులు రూపొందించిన గణనాథుడి రూపాయలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్రచౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ సూర్యనారాయణ మూర్తి, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.



## అటవీశాఖ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమల పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 26 – ప్రభాతవార్త:



వినాయక చవితి పర్వదిన సందర్భంగా ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కొత్తగూడెం ఆదేశాల మేరకు ఈరోజు కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర అటవీ శాఖ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు, పూజ పత్రి భక్తులకు ఉచితంగా పంపిణీ చేయనైనది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు జై కాంతారావు సెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు బీట్ ఆఫీసర్లు రాంప్రసాద్ లక్ష్మణ్ బావు సింగ్ దేవి సుభద్ర, పార్క్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## ఉల్లాస్.. నిరక్షరాస్యత.. ఖల్లాస్

**- మహిళా సంపూర్ణ అక్షరాస్యతే ధ్యేయంగా ఉల్లాస్**

**- మండల విద్యాధికారి జి.మంజుల**

కరకగూడెం,ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలో మండల స్థాయి ఉల్లాస్ శిక్షణ కార్యక్రమంను కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి జి.మంజుల ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా గ్రామీణ మహిళ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఇది ఒక అద్భుతమైన అవకాశం అని,అందరూ నిబద్ధతతో స్వచ్ఛందంగా పనిచేసి వంద శాతం అక్షరాస్యత సాధన దిశగా కృషి చేయాలని సూచించారు.అలాగే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా బడి మానివేసిన వారికి పదవ తరగతి,ఇంటర్మీడియట్ చదువులు కొనసాగించేందుకు,తద్వారా ఉన్నత విద్యలు సాధించి ఉపాధి అవకాశాలను పొందేందుకు ఇది గొప్ప వేదిక అని ఆమె అన్నారు.మండలంలోని 16 గ్రామ పంచాయతీల నుండి ఎంపికైన మొత్తం 32 మంది ఉపాధ్యాయులు,వివోఏ లు ఈ శిక్షణలో పాల్గొంటున్నారని తెలిపారు.మండల స్థాయిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు,వివోఏ లు ,ది. 28082025 న గ్రామ పంచాయతీ స్థాయిలో వాలంటీర్లు కూడా ఈ ఉల్లాస్ కార్యక్రమ శిక్షణ పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమాలు జిల్లా విద్యాశాఖ ,సెర్ప్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉల్లాస్ ప్రోచర్లను మండల విద్యాధికారి జి.మంజుల,ఎంపీడీవో దేవా వర కుమార్,ఎంపీఓ మారుతి యాదవ్,ఏపీఎం ఇంచార్జ్ ముత్యాలరావు,సి సి విజయలక్ష్మి మండల రిసోర్స్ పర్సన్స్ ఎమ్మార్పీఎస్ జె వెంకటేశ్వర్లు కె సూర్యనారాయణలు ఆవిష్కరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వివోఏ లు మండల రిసోర్స్ పర్సన్స్ సిఆర్పి లు పాల్గొన్నారు.

